జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 6 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 302 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:08 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి

### ఇంటి అద్దాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించే యత్నం

**వాషింగ్టన్,జనవరి5(ప్రజాజ్యోతి):** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంట్లోకి చొరబడేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి

మిగతా1 2లో..

## జనవరి 10 నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు

### సెలవులపై విద్యాశాఖ కీలక ప్రకటన

**హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి):** తెలంగాణలోని స్కూళ్లకు సంక్రాంతి సెలవులపై విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. జనవరి 10 నుంచి జనవరి 16 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటిస్తూ..సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 2లో..

### తెలుగు రాష్ట్రాల మధ్య సమైక్యత
# అవసరం

- విద్వేషాలు రేగేలా ప్రవర్తించకూడదు
- గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదు
- త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది
- కృష్ణా-గోదావరిల అనుసంధానం జరుగుతుంది
- ఏపీలోని నదులన్నీ అనుసంధానం కావాలి
- తెలంగాణలో అవసరమేరా నీళ్లు వాడుకోవాలి
- తెలుగు మహాసభల్లో ఏపీ సీఎం చంద్రబాబు



**గుంటూరు,జనవరి5(ప్రజాజ్యోతి):** గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో ఏపీ సీఎం చంద్రబాబునాయుడు గోదావరి జలాల గురించి మాట్లాడారు. తెలుగువాళ్లు కలిసుంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్టులు కట్టినట్లు వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణలో కల్వకుర్తి, ఏఎంఆర్, నెట్టెంపాడు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. భీమా ఎత్తిపోతల కూడా చంద్రబాబు హయాంలోనే పూర్తయిందని అన్నారు. గోదావరిపైనా ఉమ్మడి ఏపీలో

మిగతా 2లో..

### మధ్యంతర ఉపశమనం
# కల్పించండి
## వరద జలాలు అనేది ఎక్కడా లేదు

- వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు?
- 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం
- కేంద్ర జల సంఘం ఆదేశాలను ఏపీ పట్టించుకోవడం లేదు
- వరద జలాలపై సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలు
- తదుపరి విచారణ ఈనెల 12కి సుప్రీం వాయిదా



**న్యూఢిల్లీ,జనవరి5(ప్రజాజ్యోతి):** గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరపున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో

మిగతా 12లో..

### పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

- ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి):** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా

మిగతా 12లో..

## హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోం

- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట
- ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,జనవరి5(ప్రజాజ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్

మిగతా 12లో..

## బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు

- బీఆర్ఎస్ తీరుపై మరోసారి తీవ్ర విమర్శలు
- తెలంగాణ శాసనమండలిలో కవిత కన్నీరు
- కొత్త పార్టీ పెట్టనున్న ఎమ్మెల్సీ కవిత!

**హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి):** శాసనమండలిలో బీఆర్ఎస్‌పై కవిత మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. తన రాజీనామా ఆమోదానికి ముందు మండలిలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరిన కవిత.. భావోద్వేగానికి లోనయ్యారు. ఈ రోజు తన రాజీనామాకు దారి తీసిన పరిస్థితులను కవిత సమగ్రంగా వివరించారు.

మిగతా 2లో..



### మహిళా సాధికారితకు
# పెద్దపీట

- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం

**హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి):** మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల

మిగతా 12లో..

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన తక్కువే
- మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై

మిగతా 12లో..

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

### మరిన్ని టారిఫ్‌లు విధిస్తానంటూ హెచ్చరికలు

**వాషింగ్టన్,జనవరి5(ప్రజాజ్యోతి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా

మిగతా 2లో..

### అమెరికా దాడితో 40మంది
# పౌరుల మృతి

- విద్యుత్ వ్యవస్థ దెబ్బినడంతో పలుచోట్ల అంధకారం
- దాడిపై వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి
- చెప్పినట్లు చేయకపోతే మదురోకు పట్టిన గతే పడుతుంది
- వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,జనవరి5(ప్రజాజ్యోతి):** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం

మిగతా 2లో..



# సంపాదకీయం

## సవాళ్లతో ఎంతకాలమిా మోసాలు !

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా,గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బిఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు..పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి. ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామాలపైనా సవాళ్లు విసురుతున్నారు.ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్ధరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదుని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమిషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు. వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసినా ఫలితం దక్కడం లేదు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినా, బటన్లు నొక్కినా 2024 ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయి. తెలంగాణలో కేసీఆర్‌ను గానీ, ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డిని గానీ సంక్షేమ పథకాలు కాపాడలేదు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2024లో 'సూపర్ సిక్స్' పేరిట సరికొత్త హామీలు ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్ల మొత్తాన్ని ఏకంగా నాలుగు వేలకు పెంచారు. వాటిని పంచడానికి హెలికాప్టర్లు వేసుకుని ఊరేగుతున్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించగా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాడు జగన్మోహన్ రెడ్డి పది లక్షల కోట్లు అప్పులు చేశారని తెలుగుదేశం పార్టీ విమర్శించగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులు చూసి జగన్ అండ్ కో గుండెలు బాదుకుంటున్నారు. ప్రభుత్వాలకు ఆదాయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి నిధులు మూలుగుతుంటే ప్రజలకు పంచి పెట్టడంలో తప్పు లేదు. కానీ అప్పులు చేసి పథకాలు అమలు చేయడం, చేయని వాటిపై సవాళ్లు విసరడం మామూలయ్యింది. సవాళ్ల ప్రజలను మభ్య పెట్టలేరు. ప్రజలు చైతన్యం అయితే తప్ప ఈ దుర్మార్గాల నుంచి బయటపడలేము.

## నిలదీస్తామన్న వారు పారిపోయారు

హైదరాబాద్,జనవరి5(ప్రజాజ్యోతి): ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేదన్నారు. "శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు'అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఇకపోతే బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మొదటిపేజీ తరువాయి..

ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియోలో ఏముందంటే..' అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచుతా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుంటోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం' అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలటెరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌లను మరింత పెంచనున్నట్లు తెలిపారు. ఎ÷-లోరిడా నుండి వాషింగ్టన్ డిసికి వెళ్లే మార్గంలో ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోడీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం ముఖ్యం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే.. మేము మరిన్ని టారిఫ్‌లను విధిస్తాం' అని పేర్కొన్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల కారణంగానే భారత్ ఇప్పుడు రష్యన్ చమురు కొనుగోళ్లను గణనీయంగా తగ్గించిందని అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్‌తో పాటు లిండ్సే గ్రాహం కూడా ఉన్నారు. రష్యన్ చమురు కొనుగోలు చేసే దేశాల దిగుమతులపై 500శాతం టారిఫ్‌లు విధించే టారిఫ్ బిల్లు గురించి గ్రాహం వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలంటే, రష్యా భాగస్వామ్యులపై ఒత్తిడి తీసుకురావాలని గ్రాహం పేర్కొన్నారు. ఆంక్షలు రష్యాను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. రష్యా చమురును కొనుగోలు చేసినందుకే భారత్‌పై అమెరికా 25శాతం సుంకం విధించిందని అన్నారు.

## బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో బీఆర్ఎస్ తీరుపై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడాన్ని తాను వ్యతిరేకించానన్నారు కవిత. పార్టీలో తాను ఎప్పుడూ టికెట్ కోసం ప్రాధేయపడలేదని.. పార్టీనే తనకు పిలిచి టికెట్ ఇచ్చిందని చెప్పుకొచ్చారు. రాజకీయ పదవుల కోసం తాను బతుకమ్మ ఆడలేదన్నారు. బీఆర్ఎస్‌లో ప్రశ్నించడం వల్లే తనను అణగదొక్కారని అన్నారు. కేసీఆర్‌పై కక్షతో తనను బీజేపీ జైల్లో పెట్టిందన్న కవిత.. ఈ సమయంలో పార్టీ కూడా తనకు అండగా నిలవలేదని విమర్శించారు. 69 నాటి ఉద్యమకారులను బీఆర్ఎస్ గుర్తించలేదన్నారు. సిరిసిల్ల కలెక్టరేట్ మొదలు సచివాలయం నిర్మాణం వరకు అన్నింటిలోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి అమరజ్యోతి స్థూపం వరకు అక్రమాలకు పాల్పడ్డారన్నారు.బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదన్నారు. కేసీఆర్‌ను విమర్శిస్తే ఎవరూ మాట్లాడటం లేదని.. హరీశ్, కేటీఆర్‌ను ప్రశ్నిస్తే మాత్రం ఉద్యమాలు చేస్తున్నారన్నారు. అంతర్గత ఈ అంశాలను ప్రస్తావిస్తేనే తనపై కక్ష కట్టారని ఆరోపించారు. తనది ఆస్తుల పంచాయితీ కాదని.. తనది ఆత్మగౌరవ పంచాయతీ అని చెప్పుకొచ్చారు. తాను వ్యక్తిగా సభ నుంచి వెళుతున్నానని.. కానీ శక్తిగా మళ్లీ చట్టసభల్లోకి అడుగుపెడతానని అన్నారు.ఈ సందర్భంగా మండలిలో ఓ కవితను కూడా చదవి వినిపించారు ఎమ్మెల్సీ కవిత. అయితే కవిత రాజీనామాను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదించలేదు. భావోద్వేగంలో కవిత రాజీనామా నిర్ణయం తీసుకుని భావిస్తున్నట్టు తెలిపిన మండలి చైర్మన్.. దీనిపై పునరాలోచించుకోవాలని సూచించారు. మండలి చైర్మన్ చేసిన ఈ సూచనను కవిత తిరస్కరించారు. రాజీనామాపై పునరాలోచన లేదని స్పష్టం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. మండలిలో రాజీనామా చేసిన అనంతరం గన్‌పార్క్‌కు చేరుకున్న కవిత.. అక్కడ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణలో ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా జాగృతి పని చేస్తుందని చెప్పారు. యువత కోసం జాగృతి పార్టీగా అవతరిస్తుందని.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు.



## అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి



మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు. వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు. కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై ట్రంప్ స్పందిస్తూ.. వెనెజువెలాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు.డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దీన్ని మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది.

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నారు. ఓహియోలోని ఆయన ఇంటి అద్దాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించేందుకు నిందితుడు యత్నించాడని సీక్రెట్ సర్వీస్ ప్రకటనలో తెలిపింది. అర్ధరాత్రి సమయంలో సుత్తితో కిటికీ అద్దాలను పగులగొడుతుండగా నిందితుడిని పట్టుకున్నామని వెల్లడించింది. ఓ వాహనాన్ని సైతం అతడు ధ్వంసం చేశాడని తెలిపింది. ఈ ఘటన జరిగిన సమయంలో జేడీ వాన్స్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని అధికారులు తెలిపారు. ఆయన వాషింగ్టన్‌లో ఉన్నారని వెల్లడించారు. అయితే, నిందితుడి పేరును అధికారులు వెల్లడించలేదు.ఈ దాడి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లక్ష్యంగా చేశారా లేదా ఆయన కుటుంబ సభ్యులపై జరిగిందా అన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించిన క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను పట్టుకున్నట్లు ప్రకటిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్వహించిన మీడియా సమావేశంలో వాన్స్ హాజరు కాలేదని ఒక అధికారి తెలిపారు. అయితే, ఈ ఆపరేషన్ ప్రణాళిక, అమలును వాన్స్ దగ్గరి నుంచి పాల్గొన్నారు. నికోలస్ మదురోను శనివారం అదుపులోకి తీసుకున్న కొన్ని గంటల తర్వాత అధ్యక్షుడు ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఆయనతో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, యుద్ధ మంత్రి పీట్ హెగ్సేత్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్_యిన్ పాల్గొన్నారు.కాగా జేడీ వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి ఒక తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ గ్రామం. ఉష తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లో అమెరికాకు వలస వెళ్లారు. ఆ తర్వాత యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకోగా వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇద్దరు కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె పేరు మిరాబెల్. భారత సంస్కృతి, సంప్రదాయాలకు విలువనిచ్చే ఉషా వారి పిల్లల పేర్లను కూడా అలాగే పెట్టారు. అయితే అమెరికా ఉపాధ్యకుడిగా జేడీ వాన్స్ విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా ఎందరి నుంచో ప్రశంసలు కూడా అందుకున్నారు.

## జనవరి 10 నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు

మొదటిపేజీ తరువాయి..

అయితే ఆప్షన్ హాలీడే వినియోగించుకుంటే ఏకంగా 9 రోజుల పాటు సంక్రాంతి సెలవులను విద్యార్థులు ఎంజాయ్ చేయొచ్చు. జనవరి 10న రెండో శనివారంతో పాటు ఆ తర్వాత జనవరి 11న ఆదివారం కారణంగా సెలవు ఉండడం వల్ల సెలవులను జనవరి 10 నుంచే ప్రారంభం అయ్యేలా ప్రభుత్వం ప్రకటన చేసింది. దీంతో జనవరి 10 నుంచి జనవరి 16 సంక్రాంతి సెలవులను ప్రకటించింది. అయితే జనవరి 17న శనివారం రోజున ఆప్షన్ హాలీడే ఇస్తే.. జనవరి 18న ఆదివారం కావడం వల్ల మరో సెలవులు కలిసి వస్తుంది. దీంతో శనివారం ఆప్షన్ హాలీడే వినియోగిస్తే.. ఏకంగా 9 రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. అయితే ఆప్షన్ హాలీడే అనేది ఆయా పాఠశాల యాజమాన్య నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కానీ, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా అధికారికంగా జనవరి 17న పాఠశాలలు తెరవాల్సి ఉంది. అయితే జనవరి 17న శనివారం ఆ తర్వాత ఆదివారం కారణంగా సెలవు కలిసి వస్తుండడం వల్ల శనివారం ఆప్షన్ హాలీడే గురించి ఎక్కువగా ఆలోచించే అవకాశం ఉంది. ఒకవేళ శనివారం (జనవరి 17) వ్యక్తిగతంగా సెలవు తీసుకుంటే విద్యార్థులకు 9 రోజుల పాటు సెలవు వచ్చినట్లు ఉంటుంది.

## తెలుగు రాష్ట్రాల మధ్య సమైక్యత అవసరం

మొదటిపేజీ తరువాయి..

అనేక ప్రాజెక్టులు కట్టామని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి 6 వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయన్నారు. గోదావరి నీళ్లు వాడుకుంటే నేను ఎప్పుడూ అడ్డుచెప్పలేదన్నారు. విభజన తర్వాత కాళేశ్వరం కట్టినా గోదావరిలో చాలా నీళున్నాయని అభ్యంతరం చెప్పలేదని సీఎం చంద్రబాబు తెలిపారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదని, రాష్ట్రానికి నీళ్లు వస్తాయని అనుకున్నానని సీఎం తెలిపారు. గడచిన 40 ఏళ్లుగా 3 వేల టీఎంసీలు గోదావరి నుంచి సముద్రంలోకి పోతున్నాయన్నారు.త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరుగుతుంది. ప్రపంచంలో తక్కువ నీటి వినియోగం చేసే దేశం మన భారతదేశమే. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా గంగా, కావేరి కలవాలి దేశంలో నీటి సమస్య పరిష్కారం కావాలి. ఏపీలో ఉండే నదులన్నీ అనుసంధానం కావాలి. తెలంగాణలో గోదావరి నీళ్లు కూడా వాడుకోవాల్సిన అవసరం ఉంటే వాడుకోవాలి. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సమైఖ్యత అవసరమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరినొకరు అర్థం చేసుకుని కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. ఎంతోమంది త్యాగాలు చేశారని, ఇది రాజకీయ వేదిక కాదని నీటి విషయంలో, సహకారంలో తెలుగువారంతా కలిసి ఉండాలని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనల్ని గుర్తించే ఏకైక భాష తెలుగు భాష అని సీఎం కొనియాడారు.మరోవైపు రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఈ నెల 7న పోలవరం పర్యటనకు వెళ్లనున్నారు. ప్రాజెక్టు సందర్శన తో పాటు నిర్మాణ పనుల పురోగతి పైనా క్షత్రస్థాయిలో సీఎం సమీక్షిస్తారు. అదే రోజు సాయంత్రం విజయవాడలో సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో సీఎం పాల్గొంటారు.ఇదిలా ఉండగా మరోవైపు ఇటీవల తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ సర్కార్ తప్పుబట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపి వేశారని తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అని తెలిపిన సంగతి తెలిసిందే. జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా నాటి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టిందని వెల్లడించింది. సీమకు రోజుకు 3 టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారని, నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేసింది.



## గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం





**బోథ్, జనవరి 5 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ధన్నూర్ బి.గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి సోమవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రోహిణి వినయ్ రెడ్డి,ఉప సర్పంచ్ కారం సుజాత రవి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శిరీషలు ధన్నూర్ బి ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు సమస్యల గురించి ఆరాతీశారన్నారు.మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారన్నారు. పాఠశాలలో త్రాగు నీరుకు ఇబ్బందిగా ఉన్నందున బోర్ వెల్ కోసం ప్రయత్నిస్తామన్నారు. రెండు మాసాలలో కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని సర్పంచ్ ఎల్ల రోహిణి వినయ్ రెడ్డి హామీఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులైన యాల్ల స్వప్న, బోనగిరి సారిక, మాద ప్రశాంత్, ఉప సర్పంచ్ కారం సుజాత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా ఉపాధి హామీ పథకంపై తాను కూలీనే

**- తెల్పి చెప్పిన ఎమ్మెల్యే బొజ్జుపటేల్ మాటలు అర్థం చేసుకోలేపోతే ఎలా అధ్యక్ష,**
**- మంత్రి సీతక్క ప్రస్తావనను సమర్థించి,**
**- శాసనసభలో కొనియాడిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**

**ఖానాపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును తొలగించడాని అసెంబ్లీ చర్చలో మొన్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ తాను ఉపాధి హామీ కూలీ ద్వారానే తన తల్లిదండ్రులు చదివిస్తే చదివి తిరిగి అదే ఉపాధి హామీ కూలిగా పనిచేసే చట్టసభలో వచ్చానని క్షుప్తంగా తెలియ పరచిన సభ్యుల మాటలు మనం అర్థం చేసుకోకపోతే ఎలా అధ్యక్ష అని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో ప్రస్తావించడాన్ని ప్రశంసించారు. ఈ ఉపాధి హామీ పథకం ద్వారానే పేద కుటుంబాలు బాగుపడి. ఏకంగా చట్టసభల్లోకి వచ్చి ఇదే చట్టంపై మాట్లాడించిన ఆదేవాసుల అర్థం చేసుకోకపోవడం దురదృష్టకరమన్నారు సీతక్క మంత్రి మహాత్మా గాంధీ ప్రస్తావించిన దాన్ని ప్రతిపక్ష సభ్యులు కోపంగా ప్రస్తావిస్తున్నారు అనడం ఏంటని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు మంత్రి సీతక్క మహానీయులైన వ్యక్తులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది నిరుపేద ఆదివాసి హరిజన గిరిజన కుటుంబాలు బాగుపడ్డాయని మహాత్మా గాంధీ తోపాటు అంబేద్కర్ నెహ్రూలు చేసిన వాటిని ప్రస్తావించిన అన్నారు ఆదివాసి అడవి బిడ్డగా సీతక్కతో పాటు బొజ్జు పటేల్ శాసన సభ్యులను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రశంసించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5, (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేస్తూ ఉండాలని తెలిపారు. పిల్లలకు వసతి గృహాల్లో కల్పిస్తున్న వసతులు, తదితర వివరాలు అన్నింటినీ ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో తప్పనిసరిగా పొందుపరచాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు పదవతరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, వారి వార్షిక పరీక్షల సన్నద్ధత వివరాలు తెలుసుకుంటూ, వారి అనుమానాలు, ఒత్తిడులను దూరం చేయాలని తెలిపారు. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని ఈ నెల 31 తేదీ వరకు విజయవంతంగా కొనసాగించాలని అన్నారు. పోలీసు, కార్మిక, శిశు సంక్షేమ, తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బాల కార్మికులను బంధ విముక్తులు చేయాలని వివరించారు. బాల కార్మికులను గుర్తిస్తే, 1098 బాలల సంరక్షణ హెల్ప్ లైన్ నంబరుకు సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందికి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. నర్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూతన సంవత్సరంలో, శాఖల వారీగా సంవత్సరం పాటు చేపట్టబోయే పనులకు సంబంధించి, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం ప్రణాళికలు రూపొందించుకొని, లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలకు సంబంధించిన పుష్కర ఘాట్ల ఏర్పాట్ల గురించి, తహశీల్దార్లు నిర్దేశించిన ప్రొఫార్మాలో వివరాలు వెంటనే అందించాలని తెలిపారు. అనంతరం ఎస్సీ విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలకు సంబంధించి, కలెక్టర్ అధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలిచ్చారు... భూములు మరిచారు...

● కార్యాలయాల చుట్టూ తిరిగిన పట్టించుకోరు... ● నిర్లక్ష్యపు నీడలో రెవెన్యూ వ్యవస్థ





**ఇచ్చోడ, జనవరి 5, (ప్రజా జ్యోతి) :** రెవెన్యూ శాఖలో నిర్లక్ష్యపు ఛాయలు కొనసాగుతూనే ఉన్నా యి. ఉన్నతాధికారుల పర్య వే క్షణ లోపం వల్ల రెవెన్యూ శాఖ లోని అధికారులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగు తూనే ఉంది. రెవెన్యూ అధికా రుల నిర్లక్ష్యం, అవినీతి అక్ర మాల మూలంగా అనేక మంది పేదలు అనేక ఇక్కట్లకు గురి అ వుతూనే ఉన్నారు. జిల్లా ఉన్న తాధికారులు మాత్రం కిందిస్థా యి రెవెన్యూ అధికారుల నిర్ల క్ష్యపు నీడలను కట్టడి చేయలే క పోతున్నారు.వారి పట్ల ఏ మాత్రం పట్టించు కోలేక పో తు న్నారు. ఎంత అవినీతి అక్ర మాలకు పాల్పడుతున్నా వారి వైపు కన్నెత్తి కూడా చూడలేక పోతున్నారు. అంతో ఇంతో కంటితుడుపు చర్యగా కొన్ని రోజులు సస్పెండ్ చేసి మళ్ళీ విధుల్లోకి తీసుకుంటున్నారు. దీని వల్ల వారి అవినీతి, అక్ర మాలకు, నిర్లక్ష్యపు ధోరణి తగ్గడం లేదు. ఉన్నతాధికారుల కంటి తడుపు చర్యలు వల్ల రెవెన్యూ అధికారుల లో ఏమా త్రం భయం లేకుండా ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడు స్తూనే పేదల జీవితాలతో చెల గాట మాడుతున్నారు. రెవె న్యూ అధికారులు వ్యవహరి స్తున్న అవినీతి, అక్రమాల వల్ల అనేక మంది పేదలు రోడ్డు పా లవు తున్నారు. ఇప్పటికే ఒకరి భూములు ఇంకొకరికి పట్టాలు చేసి పేదలను నట్టేట ముంచు తున్న రెవెన్యూ అధికారులు క నీసం ప్రభుత్వం ఇచ్చిన పట్టా లకు సైతం భూములను చూప లేక పోతున్నారు. అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాల పేరిట ప ట్టాలు ఇచ్చారు, ఇది భూకా యింపా లేక నిర్లక్ష్యమా ఏమి తేలయడం లేదు. పట్టాలు మాత్రం ఇచ్చి కూర్చున్నారు. స్థలాలు మాత్రం చూపించ లేక పోతున్నారు. అనేకమంది పేదలు ఇప్పటికినీ గత కొన్ని ఏళ్లుగా రెవెన్యూ కార్యాలయాల చు ట్టూ, జిల్లా కలెక్టర్ కార్యాలఅబశ్రీశ్రీ యం చుట్టూ తిరిగినా అధికా రులలో ఏమాత్రం చలనం కని పించడం లేదు. కలెక్టర్‌తో మొ రపెట్టుకున్నా ఆయినా కూడా చలనం కనిపించకపోవడంతో నిరాశ నిస్పృ హాలకు గురవు తున్నారు. ఇచ్చోడకు చెందిన అనేకమంది పేదలు గతంలో ఇ ళ్ల స్థలాలు లేక వాటి కోసం దర ఖాస్తులు చేసుకున్నారు. దీంతో కనికరించిన స్థానిక పాలకులు రెవెన్యూ అధికారులతో చర్చ లు జరిపి ప్రభుత్వం స్థలాలను ఇళ్ల స్థలాలుగా మార్చి వారికి కేటా యించి పట్టాలు పంపిణీ చేశారు. ఇచ్చోడ శివారులో ఉన్న 46 సర్వే నంబర్‌లో దాదాపు 149 మంది పేదలకు ఎంతో ఆర్భాటంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పట్టాలు ఇచ్చారు. కానీ భూ ములు (ఆ స్థలాలు) మాత్రం ఇప్పటి వరకు చూపించ లేక పోయారు. దీంతో మాకు భూ ములు చూపండి మహా ప్రభో అంటూ జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనేఉన్నారు. ఇప్పటి వరకు దాదాపు పది మార్లు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ గోడును విలపించు కున్నా ఏమాత్రం స్పందన లేద ని వారు వాపోతున్నారు.తాజా గా సోమవారం ఇచ్చోడ కు చెం దిన పుట్ట జ్యోతి, గౌరు గంగు బాయి, కలీమా, తాజ్ బేగం తదితర పలువురు మహిళలు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు మరో మారు వినతి పత్రం స మర్పించి అనంతరం విలేకరు లతో మాట్లాడారు. కలెక్టర్ కా ర్యాలయం చుట్టూ గత 10 నె లల కాలంగా తిరుగుతూ ఉ న్నామని, జిల్లా అధికారులు ఏమాత్రం కనికరం చూపడం లేదని వాపోయారు. ఉండడానికి? ఇళ్లు లేక ఇతరుల ఇళ్లలో, అద్దె ఇళ్లలో కాలం వెల్లదీస్తున్నామని వాపోయారు. ఇ ప్పటికైనా తమకు ఇళ్ల స్థలాలు చూపాలని, లేనట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ దీక్ష చేపడుతామని హెచ్చరించారు.

# మండల స్థాయికి క్రీడాకారులు ఎంపిక



**సోన్, జనవరి 05,(ప్రజా జ్యోతి) :** సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మల్ బొప్పారం లో మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ పోటీలలో మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఇటీవల నూతనంగా ఎంపికైన వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్ బొప్పారం సర్పంచ్ దేశెట్టి నరేష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సోన్ మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆటలు ఆడడం వల్ల మానసికంగా శారీరకంగా బలంగా ఉంటామని వీటి ద్వారా వైఫల్యాలను సైతం తట్టుకునే శక్తి ఏర్పడుతుందని వెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాళం విద్యాసాగర్ తెలియజేశారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు సోన్ మండలం తరపున జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని మండల విద్యాధికారి పరమేశ్వర్ తెలియజేశారు. సర్పంచులు మేము కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నామని ఇదే క్రీడా మైదానంలో ఆడుకున్నామని వారి యొక్క మధురానుభూతులను అనుభవతులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గోదావరి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నడి రాత్రి ఖానాపూర్ పట్టణ రోడ్డు వెడల్పు ఏర్పాట్లు

**- పరిశీలించిన ఖానాపూర్ ఎంఎల్ఏ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ జనవరి 5 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కడం ప్రాజెక్టు నీటి విడుదల సధర్మాట్ కాలువ నీటి విడుదల కార్యక్రమాలతో పాటు జిల్లా అధ్యక్షుల హోదాలో నిర్మల్ ముధోల్ నియోజకవర్గాల్లో పర్యటించి ఆదివారం నడి రాత్రి తిరిగి ఖానాపూర్ చేరుకొని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్‌తో కలిసి పట్టణ కేంద్రంలో రోడ్డు వెడల్పు పనుల ఏర్పాట్లను పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఈ అభివృద్ధికి ఎన్ని నిధులను అయినా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తో మాట్లాడి తేవడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. విద్యుత్ అధికారులతో సమావేశం చేసుకొని విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లు, నూతనంగా సరిచేయాలని, మున్సిపల్ కమిషనర్ ను కోరారు. రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీ పనులు, త్వరగా, ప్రారంభించి రోడ్డు వెయ్యాలని కమిషనర్కు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం ప్రక్కగా మస్కాపూర్ వరకు రోడ్డు విస్తరణ పనులను అంచనాలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల అవస్థలు

**- విద్యార్థుల సమస్యల పట్ల ఉపాధ్యాయుల పని తీరుపై తల్లిదండ్రుల అసంతృప్తి**
**- హాస్టల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్ పని తీరుపై అసంతృప్తి**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 05 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్టల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల విద్యార్థుల సమస్యల పట్ల పట్టించుకోక పోగా నేరుగా విద్యార్థి తల్లిదండ్రులకు తమ పిల్లలు ఏడుస్తున్నారు ఇంటికి తీసుకుపోండి ఇక్కడుండి ఏడుస్తూ పారిపోతే ఎవరు బాధ్యులు మాకు ఇలాంటి బాధ్యతలు లేదు మేము ఫోన్ చేసి చెప్పడమే మా బాధ్యత గా భావిస్తూ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు చిన్న జ్వరం వచ్చినా దగ్గినా తుమ్మిన ఏడ్చిన ఇంటికి తీసుకుపొండి అని చెప్పడమే బాధ్యతగా భావిస్తూ విద్యార్థులను హాస్టల్ అంటేనే భయం పుట్టేలా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న హాస్టల్ ఆసిఫాబాద్ వైస్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరి పట్ల తల్లిదండ్రుల అసంతృప్తి సంబంధిత వైస్ ప్రిన్సిపాల్ ను వెంటనే హాస్టల్ నుండి తమకున్న వైస్ ప్రిన్సిపాల్ బాధ్యతలను తొలగించే వేరే వారికి వైస్ ప్రిన్సిపాల్ బాధ్యతలు విద్యార్థుల పట్ల బాధ్యతగా ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ పైసల కోసమే పని చేయకుండా జీతం కోసమే విధులు నిర్వహించకుండా ఎంతో కొంత సేవా భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు బాధ్యతలు విద్యార్థులకు న్యాన్యమైన విద్య అందే విధంగా విద్యార్థులు హాస్టల్ లో భయపడకుండా ఉపాధ్యాయులతో కలిసిపోయి సరైన విద్యను నేర్చుకునే విధంగా హాస్టల్లో వాతావరణన్ని సృష్టించి విద్యార్థుల జీవితాలు విద్య వైపు నడిచే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది విద్యార్థులకు జ్వరము దగ్గు తుమ్ము జలుబు ఇతరేతర కారణాలు వస్తే ఏడిస్తే ఉండను అంటే ఇదే చదునుగా భావిస్తూ ఉన్న విద్యార్థులను ఇంటి బాట పట్టిస్తున్న వ్యక్తులపై ఇందుకు సహకరిస్తున్నా ఉన్నత అధికారులపై చర్యలు చేపడుతూ విచారణ చేపట్టి ఆయా సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందంటున్నా తల్లిదండ్రులు ఏ ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల బాధ్యతగా వివరించకపోతే బాధ్యతగా విద్యను అందించకపోతే విద్యార్థులకు నేను విద్యను అందించిన నీ మొండికేసిన వారిపైన విద్యనందించని వారిపైన ప్రత్యేక పరిశీలన చేస్తూ కొమరం భీం జిల్లాలో విద్యార్థులకు న్యాన్యమైన విద్య అందించకపోతే విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లాలో పెద్ద ఉద్యమాన్ని సృష్టించి జిల్లాలో గల పిచ్చి పీడా కలుపు మొక్కల లాంటి వాళ్లను వెంటనే ఏరి పారేసే కార్యక్రమం త్వరలో ప్రారంభించనున్న విద్యార్థి తల్లిదండ్రులు ఇప్పటికైనా సంబంధిత అధికారులు హాస్టళ్లపైన ప్రత్యేక పరిశీలన చేస్తూ పర్యవేక్షస్తూ జిల్లాలో బానిస విద్యను పట్ల విముక్తి కి జిల్లాలో గల రాజకీయ నాయకత్వం సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది మన పిల్లలకు జిల్లాలో విద్య సరిగా అందకపోతే అమాయకత్వం పోదు బానిసత్వమే మనలో ఉంటే ప్రశ్నించడమే కనుమరుగబోతుంది మన ప్రాంతంలో దోచుకున్నది కూడా చూడలేని దౌర్భాగ్య స్థితిలో మనం ఇంకా ఉండి పోవాల్సిన స్థితిలోనే కొనసాగాల్సిన అవసరం ఉంది రండి కలిసి రండి పోరాడుదాం విద్యార్థి సమస్యల పట్ల జిల్లాలో నాణ్యమైన విద్య పట్ల ఈ బానిసత్వం పోవాలంటే సరైన విద్యను అందుకోవాల్సిన అవసరం ఉంది సక్రమంగా పనిచేయని జిల్లా ఉన్నత అధికారులను ముడుపులకు ముడిపడే అధికారులను ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక నిఘా వ్యవస్థలో ఏరి పారేయాల్సిన అవసరం ఉందంటున్నా స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించే విద్యార్థి తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యాయులు క్షమాపణలు కోరడం ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా భావించాల్సిన నెలకొంది.

# మైనర్లు, మద్యం తాగిన వారు వాహనాలు నడిపితే కఠిన చర్యలు-ఎం.వి.హెచ్ కిషోర్ చంద్ర



**జన్నారం, జనవరి 5 (ప్రజాజ్యోతి) :** మైనర్లు గానీ, మద్యం సేవించిన వారు గానీ వాహనం నడిపితే అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ చంద్ర అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనం నడిపిన వారిపై,వారికి వాహనాలు ఇచ్చిన వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పక సీట్ బెల్ట్ ,హెల్మెట్ ధరించాలని మరియు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. ప్రతిరోజు బయటికి వెళ్లే సమయంలో బండి కండిషన్ తప్పక చూసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ కరస్పాండెంట్ ఎర్ర సంపత్ రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా కాకతీయ పాఠశాల నిర్వహణ

**- జీవో ఎంఎస్ నెంబర్ఓ1 ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి**
**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీవీ జెఏస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్**

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 5 (ప్రజా జ్యోతి) :** మందమర్రి మండలం గద్దె రాగడి ప్రాంతంలో కాకతీయ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ విద్యాశాఖ జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ఓ1 నిబంధనలను పాఠశాల యాజమాన్యం బహిరంగంగా ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బచ్చలి ప్రవీణ్ టీవీ జెఏస్ జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు.

ఈ మేరకు కాకతీయ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, హైవేకు పక్కనే స్కూల్ భవనం ఉండటం. స్కూల్ భవనిర్మాణం పూర్తి కాకముందే అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన అన్నారు. కాకతీయ పాఠశాల స్పష్టంగా జీవో నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు.

అయినప్పటికీ సంబంధిత అధికారులు మందమరి ఎంఈఓ తూతూ మంత్రంగా సమగ్ర విచారణ చేపట్టకుండా అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న కాకతీయ పాఠశాలపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిబంధనలకు తూట్లు పొడుస్తున్న పాఠశాలలపై ప్రభుత్వం ఎందుకు కఠినంగా వ్యవహరించడంలేదని బచ్చలి ప్రవీణ్ ప్రశ్నిస్తున్నారు. విద్య అనేది వ్యాపారం కాదని, పిల్లల భద్రత, భవిష్యత్తే ముఖ్యమని గుర్తించి జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని కోరుతూ కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.కాకతీయ పాఠశాలపై విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే అనుమతులు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమానికి సిద్ధమని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.



## హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా న్యాయమే గెలిచింది



**జన్నారం, జనవరి 5 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే శాసనసభ పక్ష ఉప నాయకులు హరీష్ రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచిందని బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడీ గంగాధర్ అన్నారు.ఈ సందర్భంగా జాడి గంగాధర్ మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ పేరుతో ఆయనపై బురద జల్లి రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని చూసినా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి ఒక చెంప పెట్టని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేవని తెలిసినా కేవలం కక్ష సాధింపు కోసమే సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్కడ చ్చుదురు కావడం హర్షనీయం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కాలని చూస్తే ఫలితం ఇలాగే ఉంటుందని అక్రమ కేసులు పెట్టి బెదిరించడం మానుకొని ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలపై దృష్టి సారించాలని అన్నారు.

## ప్రజావాణికి 48 ఫిర్యాదులు

**గద్వాల జనవరి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా



కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మనారాయణ,నర్సింగరావు,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లాలో గెజిట్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో ఉన్న వక్ఫ్ భూములను ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం




కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ ఆధ్వర్యంలో వక్ఫ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆయా ప్రాంతాల్లో 898.36 ఎకరాలు ఉన్న వక్ఫ్ భూములు అక్కడక్కడ ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిని సంరక్షంచి వక్ఫ్ బోర్డుకు అప్పగించాల్సిందిగా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ ఎక్కడెక్కడ ఆక్రమణలు జరుగుతున్నట్లు గుర్తించారో వాటి వివరాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కమిటీ సభ్యులను సూచించారు. గెజిట్ ప్రకారం ఉన్న వక్ఫ్ భూములకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను వేగంగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ



ఖీమ్యా నాయక్, హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చిన ప్రజావాణి ప్రత్యేక అధికారి సహదేవ్ తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 05:**
జోగులంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామం జడ్పీ.హెచ్.ఎస్ హై స్కూల్ లో గతవారం



క్రిందట మధ్యాహ్న భోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థులు ఆందోళన చెందిన విషయం తెలిసిందే. అయితే ఇంతకుముందు ఉన్న వంట వారిని తీసివేసి కొత్త వంట వారిని ఏర్పాటు చేయగా సోమవారం రోజున పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ బుజ్జన్న అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శైలజ వారు మధ్యాహ్న భోజనాని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనం విద్యార్థులకు అందించాలి మెనూ ప్రకారంగా సక్రమంగా పాటించాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రామన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాటించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పై అధికారులకు పలు సూచనలు చేశారు. జనవరి ఒకటి నుంచి నెలాఖరు వరకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దీనిని మరింత పగడ్బందీగా నిర్వహించేందుకు ముందుగా జిల్లా అధికారులు వారి సిబ్బంది రోడ్డు భద్రత నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. చాలామంది జిల్లా అధికారులు వారి సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారని అదేవిధంగా కారు నడిపేటప్పుడు సీట్



బెల్టులు వేసుకోకపోవడం గమనించడం జరిగిందన్నారు. అందువల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. ఇక నుండి ఐ.డి. ఒ.సి లోపలికి వచ్చే ప్రతి ద్విచక్ర వాహనం దారుడు హెల్మెంట్ లేకుండా వస్తె ముందు జరిమానాలు వేయడం జరుగుతుందని, అయిన తీరు మార్చుకోకపోతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే విషయం పై అధికారులు తమ దిగువ శ్రేణి సిబ్బందికి సరైన సూచనలు, ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఆర్టీసీ, లారీ, ఆటో డ్రైవర్లకు ఈ మాసంలో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే 12 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, అక్కడ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత పై సమన్వయంతో పనిచేస్తామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, రోడ్డు రవాణ అధికారి మానస, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయం
### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయిహెూర్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ బాలాజీ నాయక్ వివరాలు తెలిపారు. 2017-25 మధ్యకాలంలో 25 కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన కలెక్టర్ జిల్లాలోహెూంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘాహెూట్టాలని సూచించారు. మెడికల్ దుకాణాలలో ఆల్ఫాజోలం వంటి డ్రగ్స్ ను డాక్టర్ సిఫారసు చేయకుండా ఇవ్వవద్దని ఆదేశించారు. అనుమతులు లేకుండా అలాంటి డ్రగ్స్ ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. కాగా సంబంధిత అధికారి స్పందిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలని అబ్కారి శాఖ అధికారికి సూచించారు. కల్లు లో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు.



చిన్నపిల్లలకు కల్లు అమ్మిన దుకాణాల లైసెన్స్ రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సాగు పైహెూవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.హెూగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, ఇదివరకే ఏర్పాటు చేసి ఉంటే యాక్టివేట్ చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల సరఫరా పై అనుమానిత ప్రాంతాల్లో దృష్టి సారించి విద్యార్థులను డ్రగ్స్ వైపు మళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ సునీత మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈగల్ టీం ఆధ్వర్యంలో కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంపై పూర్తిగా దృష్టి సాధించి ఎఫ్ఐఆర్ లు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో భద్రతా చైతన్యం
### "సురక్ష పోలీస్ కళాబృందం"చే అవగాహన కార్యక్రమం
### క్రమశిక్షణ ఉ సైబర్ జాగ్రత్తలు ఉ రోడ్డు భద్రతపై సందేశాలు

**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయం సమాచారం ప్రకారం జిల్లా ఎస్.పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపల్లిలో సురక్ష పోలీసు కళాబృందం, షీటీం, ఏ.హెచ్.టి.యు సంయుక్తంగా సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎస్ఐ భూపాల్ రెడ్డి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేస్తే ఉత్తమ భవిష్యత్తు






సాధ్యమవుతుందని సూచించారు. పోలీసు కళాబృందం సభ్యులు పాటలు, సందేశాల ద్వారా సామాజిక సమస్యలు, నేర నివారణ, ప్రజా భద్రతపై చైతన్యం కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని, మొబైల్‌తో వాహనం నడపరాదని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఈ సూచనలు చేరవేయాలని కోరారు. సైబర్ నేరాల విషయంలో ఓటీపీ, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని, మోసాలకు గురయితే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు, అక్రమ రవాణా, గుడ్ టచ్‌ఉబ్యాడ్ టచ్, పోక్సో చట్టం పట్ల అవగాహన కల్పిస్తూ బాలికలు మరియు మహిళల భద్రత కోసం షీటీం ప్రత్యేకంగా పనిచేస్తోందని, అవసరమైతే షీటీం నంబర్ 8712659365ను సంప్రదించాలని తెలిపారు. జిల్లా యువత మంచి భవిష్యత్తు సాధించాలని జిల్లా ఎస్పీ జానకి సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ఫౌజియా, ఏ.హెచ్.టి.యు ఎస్ఐ సుజాత, షీటీం ఏఎస్ఐ జయరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా అధికారులు పని చేయాలి: జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల జనవరి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
జిల్లాలో అధికారులందరూ పూర్తి భాద్యతతో పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు కోరారు.సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు జోగులాంబ గద్వాల జిల్లాలో రెండేళ్లపాటు సేవలందించిన జిల్లా కలెక్టర్





బి.యం.సంతోష్ ని జిల్లా అధికారులు,తహసీల్దార్లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా రెండేళ్లపాటు సేవలందించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.క్షత్ర స్థాయిలో పని చేయకముందు తాను జీహెచ్ఎంసీ,టీజీపీఎస్సీ వంటి సంస్థల్లో పని చేసిన అనుభవం ఉందని,జిల్లా కలెక్టర్‌గా తన మొదటి పోస్టింగ్ జోగులాంబ గద్వాల జిల్లానే కావడం తనకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందన్నారు.జిల్లాలో పని చేస్తూ అనేక విషయాలు నేర్చుకున్నానని,ఈ జిల్లా ఇక్కడి అధికారులు,ప్రజలు తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని కలెక్టర్ పేర్కొన్నారు.వచ్చిన మొదటి సంవత్సరంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ,అధికారుల సహకారం,సమన్వయంతో వాటిని అధిగమించి ముందుకు సాగగలిగామని తెలిపారు.మంచి టీమ్ ఉన్నందునే జిల్లాలో కలెక్టర్‌గా విజయవంతంగా పని చేయడం సాధ్యమైందని స్పష్టం చేశారు.జిల్లాలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు,గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో,పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించమని తెలిపారు.ఈ జిల్లాలో లభించిన అనుభవం తన భవిష్యత్ పరిపాలనా జీవితంలో మరింత మంచి పనులు చేయడానికి ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం అధికారులకు కల్పించిన అధికారాలను ప్రజల అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సూచించారు.జోగులాంబ గద్వాల జిల్లా విద్యా పరంగా ఇంకా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని,అందరూ కలిసి కృషి చేసి అక్షరాస్యతను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం తనకు సహకరించిన ప్రతి ఒక్క అధికారి,సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,జోగులాంబ గద్వాల జిల్లా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే జిల్లాగా నిలిచిపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మ నారాయణ,నర్సింగ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు,ఆర్డీఓ అలివేలు,జిల్లా అధికారులు,తహసీల్దార్లు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తా
### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి


**కల్వకుర్తి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పురాతన శివాలయం నిర్మాణం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ.. గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు, "పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని తెలుపుతూ,గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు... ఆలయాన్ని సందర్శించి,పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. ఆలయఅర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టిన యాజమానులపై కేసులు
### – ఆపరేషన్ స్మైల్ ద్వారా బాల కార్మిక నిర్మూలనకు కఠిన చర్యలు
### – 18 ఏళ్లలోపు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**
బడి ఈడు పిల్లలు పాఠశాలల్లో కాకుండా బయట ఇతర పనుల్లో ఉంటే ఆపరేషన్ స్మైల్ ద్వారా యాజమానుల పై కేసులు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలు విద్యాలయాల్లో పాఠాలు నేర్చుకోవాలి తప్ప ఏ ఇతర పనుల్లో ఉండకూడదని చెప్పారు. ఇటుక బట్టి వ్యాపారాలు, హెూటళ్లు, మెకానిక్ షాప్, బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద భిక్షటన చేయటం వంటి వారిని ఆపరేషన్ స్మైల్ ద్వారా గుర్తించి పిల్లలను పాఠశాలల్లో చేర్పించి సంబంధిత యాజమానుల పై కేసులు చేయాలని సూచించారు. జిల్లా సంక్షమ శాఖ, పోలీస్, లేబర్, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా సంక్షమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ అందించిన కుంజా సూర్య



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు మండలం కొత్తూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించ బోతున్న శ్రీలక్ష్మి నరసింహ స్వామి క్రికెట్ టోర్నమెంట్‌కు ములుగు మండలం జగ్గన్న పేట గ్రామ క్రికెట్ టీం సభ్యులకు సోమవారం మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య టీషర్ట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారు పాల్గొనబోయే క్రికెట్ టోర్నమెంట్‌లో నైపుణ్యత ప్రదర్శించి ఫైనల్‌లో గెలుపొందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, ములుగు మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ నాయకులు నాంపల్లి సుమన్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా మహమ్మారిని, అరికట్టాలి పేద కుటుంబాలను కాపాడాలి

- సర్పంచికి వినతి పత్రం అందించిన రాయపర్తి యువకులు

**రాయపర్తి జనవరి 5 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని సామాన్య ప్రజలను బలితీసుకుంటు పచ్చని సంసారాల్లో చిచ్చు రేపూతున్న గుడుంబాను (నాటుసారా) అరికట్టాలి అని కోరుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సోమవారం వినతిపత్రం అందచేసిన యువత వరంగల్ జిల్లా రాయపర్తి గ్రామంలో విచ్చలవిడిగా గుడుంబా అమ్మడం వలన యువత ఈ గుడుంబాకు బానిసలై పేద మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. అందువల్ల చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయి ఎంతోమంది మహిళలు వితంతువులు అవుతున్నారు, ఈ గుడుంబా వల్లన అనేక మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారుతున్నారు, రాయపర్తి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలను బలితిసుకుంటున్నా ఈ గుడుంబా( నాటుసారా) మహమ్మారిని పై అధికారుల దృష్టికి తిస్కుల్లి వెంటనే అరికట్టి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దళితరత్న ఐత సంపత్ మాజీ ఉపసర్పంచ్ ఎండీ మహమూద్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు గారే వెంకటస్వామి యువజన సంఘాల నాయకులు గారే నరేష్ మరియు గారే విష్ణు, ఐత రఘువరన్ మరియు ఐత గౌరీ రాకేష్ మరియు ఐత గౌరీ సతీష్ తతితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత



లయన్స్ క్లబ్ మెంబెర్ టింగిలికారి సత్యనారాయణ



**ఆత్మకూరు, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత మనందరి బాధ్యత అని లయన్స్ క్లబ్ మెంబెర్, అడ్వకేట్ టీంగిలికరి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రం లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మహిళా సహాయత కమీటిలకు ఏర్పాటు చేసిన మహిళా రక్షణ చట్టాలు సహాయ వ్యవస్థ ల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ.. సమాజం లో ఆడపిల్ల మనుగడే ఒక సవాలు గా మారిందని. బయటికి వెల్లిన అమ్మాయి తిరిగి క్షమంగా ఇంటికి చేరుకొనేవరకు ప్రతి తల్లి తండ్రులకు భయంగానే ఉంటారు. పిల్లల ప్రవర్తనను వారి అలవాట్లను గమనించాలని మహిళ రక్షణ హక్కుల కోసం మన రాజ్యాంగం అనేక చట్టాలను అందించడం జరిగింది అందులో ఆడ శిశువుల హత్యలను ఆపే చట్టం పిసి పి ఎన్డిటి 1994 గృహహింస నిరోధక చట్టం 2005 పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 లైంగిక నేరాల నుండి పిల్లలకు రక్షణ చట్టం 2012 బాల్యవివాహాల నిరోధక చట్టం 2008 మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం 1986 ఇలా చాలా చట్టాలు మహిళల కోసం ఉన్నాయి ఈ చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవలని అన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ.. సర్వోదయ మహిళల కోసం మహిళా హెల్ప్ లైన్ వైద్య సహాయం తాత్కాలిక ఆశ్రయం ఆర్థిక సహాయం కౌన్సిలింగ్ ద్వారా విడిపోయిన కుటుంబాలను ఇప్పటివరకు సుమారుగా 30000 వరకు కలపడం జరిగిందని కుటుంబ వ్యవస్థ నుండి లింగ వివక్షత ప్రారంభమై సమాజ స్థాయిలో కట్టు బాట్లు ఆచార వ్యవహారాలుగా మారి లింగ ఆధారిత హింసకు దారితీస్తున్నాయని లింగ ఆధారిత హింసను నిర్మూలించడానికి బాల్యదశ నుండి ఆడ మగ సమానత్వం పెంచుటకు బాల బాలికలకు అవగాహన కలిగించేలా సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్ అరుణ సంస్థ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్ సిఏ విజయలక్ష్మి మహిళా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత మనందరి బాధ్యత



శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో శ్రీరంగనాథ గోదాదేవికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప దీక్షదారులకు భిక్ష కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వాములకు, అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షదారులు సాంప్రదాయబద్ధంగా కూర్చొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షంచారు. భిక్ష కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, ఉప సర్పంచ్ భాష బోయిన పైడిద్ద, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ప్రముఖ న్యాయవాది టింగిల్కారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తణుగల సందీప్, భయ్యా కుమారస్వామి, కోల రమేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అయ్యప్పఉవెంకటేశ్వర స్వామి దీక్షదారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గవర్నర్‌ను కలిసిన ట్రాన్స్ జెండర్స్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 05, (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ లోక్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ట్రాన్స్ జెండర్స్ కమ్యూనిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఎడ్ల బండి, శాల్వా, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ సమస్యలు, హక్కులు, సంక్షమ పథకాల అమలుపై వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, రాష్ట్ర సలహాదారు ఇ.వి. శ్రీనివాస్ రావు నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో రిజర్వేషన్ల అమలు, సంక్షమ నిధుల వినియోగం, ఉపాధి అవకాశాలు, షెల్టర్ హోమ్స్, పెన్షన్, హౌసింగ్, లేబర్ కార్డుల జారీ వంటి ప్రధాన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. ట్రాన్జెండర్ కమ్యూనిటీకి పోలీస్ శాఖ, హైదరాబాద్ మెట్రోలో ఉపాధి అవకాశాలు కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వినతులను సానుకూలంగా స్వీకరించిన గవర్నర్ అవసరమైన చర్యలపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీస్తుళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ. స్నేహ, జే. పూర్ణిమ రెడ్డి, వి. రింషా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 05, (ప్రజాజ్యోతి) :** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల (జాతర) ఆహ్వాన పత్రికను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దేవాదాయ ధర్మాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖకు శుక్రవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, ప్రధాన అర్చకులతో కలిసి మంత్రి గారిని కలిసి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను తెలిపారు. అనంతరం మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే నాగరాజులకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నాగరాజును అడిగి తెలుసుకున్న మంత్రి సురేఖ, భక్తుల సందడి మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో నందనం గ్రామ సర్పంచ్ జెట్టబోయిన రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, మహమ్మద్ చోటే తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కార్యకర్తల సమావేశంలో నిర్ణయం



**పరకాల, జనవరి 05, (ప్రజా జ్యోతి) :** పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు ఇంచార్జి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి దామెర మండల వైస్ ఎంపీపీ జాకీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరుకాగా, స్థానిక వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షమ పథకాలను, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో సమర్థవంతంగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేసినట్లు కొనియాడారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో కార్యకర్తలు దృఢంగా నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సుద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియా బానీ, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు, రైతు కమిటీ నాయకులు దగ్గు రాజేశ్వరరావు, ఎండి ఉమర్, ఖలీం, మంజుర్, శివుడు, మహిళా కమిటీ అధ్యక్షురాలు గందే అనిత, ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి వాణి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరపలో తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన

**నల్లబెల్లి, జనవరి 5( ప్రజా జ్యోతి) :** మిరప పంటను ఆశించే వివిధ రకాల తెగుళ్లు, ముఖ్యంగా నల్ల తామర పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఉద్యాన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ సూచించారు. సోమవారం నల్లబెల్లి మండలంలోని కొండాయిల్ పల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ. మిరపలో నల్ల తామర పురుగు, పచ్చదోమ, తెల్లదోమ వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు పాటించాల్సిన నివారణ చర్యలను వివరించారు. ఎకరానికి 30 నుంచి 40 వరకు పసుపు, నీలి రంగు జిగురు అట్టలను అమర్చుకోవడం ద్వారా పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. వేప నూనె, కానుగ నూనె పిచికారీ చేయడం వల్ల మంచి ఫలితం



ఉంటుందని తెలిపారు. పంట ప్రారంభంలోనే మేలైన, నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం ద్వారా తెగుళ్లను కొంతవరకు నియంత్రించవచ్చని సూచించారు.

**ఉద్యాన పంటలతో అధిక లాభాలు :** మండల వ్యవసాయాధికారి రజిత బన్న మాట్లాడుతూ. రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి పంటలు సాగు చేయడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం గెలల కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారిణి అల్లకొండ జ్యోతి, విస్తరణాధికారి త్రివేణి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ కరుణాకర్ గ్రామ సర్పంచ్ నరేష్ రైతులు కోల రామారావు, లగాని లింగారెడ్డి, వీరారెడ్డి, పెద్దల కొమరారెడ్డి, అనుముల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మానసిక ఆరోగ్యసేవలు అత్యవసరం

తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాంచందర్






**వరంగల్ సిటీ, జనవరి 05(ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం నేటి ఆధునిక సమాజంలో మానసిక ఆరోగ్య సేవలు అత్యవసరమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.మోతుకూరి రాంచందర్ అన్నారు. సోమవారం వరంగల్ సైన్స్ సెంటర్లో నిర్వహించిన తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు పోగు అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోత్కూరి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పెరుగుతున్న ఒత్తిళ్ల నడుమ అనేక జీవితాలు అర్ధాంతరంగా ముగుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఒత్తిడితో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్న సమయంలో సైకాలజిస్ట్ ల పాత్ర కీలకమన్నారు. ముఖ్యంగా నేటి యువతరం విద్యార్థులు మరియు ప్రజలు అనేక రకాల మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటూ సర్దుబాటు చేసుకోలేక జీవితాన్ని ముగించాలనే ధోరణలు ఎక్కువ అవుతున్న ఈ తరుణంలో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ పాఠశాలలు కళాశాలలు మరియు వివిధ సమూహాలలో సమావేశాలు నిర్వహించి మానసిక ఆరోగ్యము గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు అని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మురళీధర్ రావు జిల్లా అధ్యక్షుడు పోగు అశోక్, జనరల్ సెక్రటరీ శ్రీలత, ఉపాధ్యక్షుడు బొజ్జ సురేష్, హరీష్, భారత అశోక్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ సిటీ, జనవరి 05(ప్రజాజ్యోతి) :** వరంగల్ ఆర్యవైశ్య ఉన్నత పాఠశాల 1960 నుంచి 70 వరకు పదవ తరగతి బ్యాచ్ ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం రామన్నపేటలోని ఓ వేడుకల మందిరంలో ఘనంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత మిత్రులంతా ఒకచోట కలుసుకొని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ రాధ వృద్ధులు మానసిక ప్రశాంతతc అనే అంశంపై ప్రసంగించారు. వృద్ధులు మానసికంగా దృఢంగా, ప్రశాంతంగా ఎలా ఉండాలో వివరించారు. విద్యార్థులు వారి గురువులైన రామలింగం మరియు బాలరాజు లను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో విద్యార్థులు మహాబలేశ్వర్, ఆనంద్, నాగేశ్వరరావు, లింగమూర్తి, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, సుధాకర్ ,గోపాల్ రావు, గోపీనాథ్, విశ్వేశ్వరరావు, నర్సింగం, నరసింహారావు, సుబ్రహ్మణ్యం, సంపత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- నగర మేయర్ గుండు సుధారాణి
- పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాల ఏర్పాటు
- కమిషనర్‌తో కలిసి హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన మేయర్
- ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి మెడికవర్ ఆసుపత్రిలో ఃఉచిత పరీక్షల పోస్టర్ః ఆవిష్కరణ




**వరంగల్ సిటీ, జనవరి 05(ప్రజాజ్యోతి) :** పారిశుధ్య సిబ్బందికి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ఇండోర్ స్టేడియం వద్ద పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా cఆరోగ్యవంతమైన కార్మికులు శక్తివంతమైన నగరంలో భాగంగా బల్దియా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం జీడబ్ల్యూ ఎంసి, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అని గతంలో ఏర్పాటు చేసిన క్యాంప్‌లకు భిన్నం అని పూర్తి స్థాయిలో పారిశుధ్య



సిబ్బందికి కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందించడానికి మెడికవర్ హాస్పిటల్ వారు ఉచితంగా పరీక్షలు నిర్వహించడానికి ముందుకు రావడం జరిగిందని బల్దియా ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది కుటుంబసభ్యులకు రూ.8 వేలకు అందించే 14 రకాల పరీక్షలను రూ.వెయ్యి కే అందించడం జరుగుతుందని చెత్తలో పనిచేసే సిబ్బందికి ఊపిరితిత్తుల సమస్యలు ఉండే అవకాశం ఉంటుందని ముందస్తుగా పరీక్షలు నిర్వహించుకోవాలని, క్యాన్సర్ నిర్ధారణ కోసం స్క్రీనింగ్ చేసి ముందస్తుగా గుర్తించేలా ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు దశల వారీగా సుమారు 4 వేల మంది ఉద్యోగులు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ నిర్దేశిత కాలంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పించేలా, లేబర్ కార్డులను అందించడానికి చర్యలు తీసుకొంటామని మేయర్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది నిత్యం చెత్తలో డంప్ యార్డ్‌లో పని చేస్తారని, వారి సేవలు చాలా గొప్పవని అన్నారు. అందువల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంటుందని రెగ్యులర్‌గా డిఎంహెచ్ఓ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో కార్పొరేట్ సేవలు అందించాలని మేయర్ ప్రతిపాదిం చారని, అంతేకాకుండా నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహిం పజేయాలని ఇందుకోసం హాస్పిటల్ యాజమాన్యం కార్డు అందజేస్తారని అన్నారు. కార్పొరేషన్ నుండి ప్రత్యేకంగా షెడ్యూలు తయారు చేస్తున్నామని దీనివల్ల కార్మికులకు వీలు ఐనప్పుడు పరీక్షలు నిర్వహించుకోవడానికి దోహదం చేస్తుందని అన్నారు. పారిశుధ్య సిబ్బంది ఇంతటి చక్కని అవకాశాన్ని వినియోగించు కోవాలని, సిబ్బందికి కేటాయించే బుక్‌లో వారి ఆరోగ్య వివరాలు (మెడికల్ హిస్టరీ) పొందుపరచబడి ఉంటాయని ప్రతి రోజు 100- 150 మందికి పరీక్షలు చేస్తారని, షెడ్యూలు వారిగా సిబ్బందికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. అంతకు ముందు ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి మెడికవర్ ఆసుపత్రిలో అందించే వైద్య పరీక్షల సమాచారం కోసం ఏర్పాటు చేసిన ఉచిత పరీక్షల పోస్టర్‌ను మేయర్ కమిషనర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మేయర్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పారిశుధ్య సిబ్బందికి అందిస్తున్న మందులను (ఫార్మసీ) నీ కమిషనర్ మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, సిహెచ్ఓ రమేష్, ఇంచార్జి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మరెడ్డి, ఆసుపత్రి సెంటర్ హెడ్ నమ్రత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరినాథ్, వైద్యులు డా.సంతోష్ మదాని, డా.అబిజాన్, డా.సునీత, డా.అగస్త్య, డా.గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్



- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- వివిధ విభాగాలకు చెందిన 90 ఫిర్యాదుల స్వీకరణ
- ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్

**వరంగల్ సిటీ, జనవరి 05(ప్రజాజ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 45, ఇంజనీరింగ్ 22, రెవెన్యూ 15, హెల్త్ శానిటేషన్ 05, నీటి సరఫరా 02, హార్టికల్చర్ 01 మొత్తం 90 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సిహెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్న రాణి, సమ్మయ్య, టి ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బూత్కూరి వెంకటరెడ్డి

నడిగూడెం, జనవరి 5, ప్రజా జ్యోతి
సర్పంచుల సమస్యల పరిష్కారానికి చోరవ చూపుతానని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన భూత్కూరి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం నందు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో




రామాపురం సర్పంచ్ భూత్కూరి వెంకటరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుల్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు సర్పంచ్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డిని సర్పంచ్ లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్,దాట్ల నాగేశ్వరరావు,పాటిబండ్ల వెంజటేశ్వర్లు,వేల్పుల సోమయ్య,కంభంపాటి సరిత,అట్టూరి పుష్పావతి,చిర్రా రమ్య,దొడ్డి నరసింహారావు, విమలపంగు సరోజిని, ధారావత్ వరలక్ష్మ,కేశగాని సరిత. లు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి కొరట్ల తిరుపయ్య మృతి బాధాకరం

### సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, జనవరి 5 ,ప్రజా జ్యోతి:
ఎన్ ఎస్ పి డిపార్ట్ మెంట్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి



విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగి నడిగూడెం గ్రామానికి చెందిన కోరట్ల తిరుపయ్య ఆదివారం తెల్లవారు జామున అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మృతుడి నివాసం వద్ద అయన పార్తివదేహం పై పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము, మహీంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు,కత్తి విజయ్, దున్న రాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలు ప్రారంభం

- 2026-27 విద్యాసంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం
- ఈనెల 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి
- మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదే సరైన సమయం
- నాగార్జునసాగర్ గురుకుల ప్రిన్సిపాల్ రవికుమార్

నాగార్జునసాగర్ జనవరి 5 ప్రజా జ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక,గిరిజన, వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ దరఖాస్తు తేదీ జనవరి 21,2026 చివరి దశకు చేరుకుంది,ఈ నేపథ్యంలో సోమవారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల




ప్రిన్సిపాల్ రవికుమార్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిణి స్వప్న ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశం కల్పించిందన్నారు, 5వ తరగతిలో ప్రవేశంతో పాటు,6 నుండి 9వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థుల్లోని నైపుణ్యతను పెంపొందిం చేందుకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తారు,కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన,ఉచిత వసతి,పౌష్టికాహారం అందించడం ఈ సంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు,
,పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఇదొక గొప్ప సువర్ణ అవకాశమానరు,అయితే దరఖాస్తు చివరి తేదీ జనవరి 21,2026 పరీక్ష తేదీ ఫిబ్రవరి 22,2026 (ఉదయం 11 నుండి 1 వరకు) కొనసాగుతుందని ఆయన కొనియాడారు,గురుకుల దరఖాస్తులు ప్రభుత్వ వెబ్‌సైట్ అధికారిక పోర్టల్ ష్ట్రజూం:ౕ/స్త్రషవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు,ఒక ఫోన్ నంబర్‌పై ఒకే దరఖాస్తుకు మాత్రమే అనుమతి ఉంటుంది,కాబట్టి వివరాలు నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు,గడువు సమీపిస్తున్న తరుణంలో వెబ్‌సైట్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది,కాబట్టి చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే ఆన్‌లైన్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలనరు.

## స్కూల్ బస్సు డ్రైవర్ల కు రోడ్డు భద్రత అవగాహన సదస్సు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ హై స్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసులు,ట్రాఫిక్ పోలీసులు,రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల కళాశాలలు పాఠశాలల బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై స్థానిక సిటీ టాలెంట్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం పాల్గొని డ్రైవర్లకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్టీవో మరియు పట్టణ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి



చేయాలి వాహనాలు నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా అప్రమత్తతో నడపాలని సూచించారు పాఠశాల కళాశాల విద్యార్థులను రవాణా చేసే బస్సులు పూర్తి కండిషన్ లో ఉండాలని విద్యార్థులను సురక్షతంగా గమ్యానికి చేర్చాలని సూచించారు.తల్లిదండ్రులు మీపై పెట్టిన బాధ్యతను నమ్మకాన్ని గుర్తించాలని అన్నారు.చాలా ప్రాంతాల్లో బస్సు ప్రమాదాలకు గురై విద్యార్థులు గాయాల పాలవుతున్నారని గుర్తు చేశారు.వాహనాన్ని నడిపేటప్పుడు ఇండికేటర్స్ ఉపయోగించడం సైడ్ మిర్రర్స్ ద్వారా వెనక వచ్చే వాహనాలను గమనించడం చేయాలన్నారు,పిల్లలు ఉన్న



సమయంలో బస్సును నిదానంగా నడపాలని ఓవర్టేకులు చేయవద్దని సూచించారు.రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నిదానంగా నడపడంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాలోని పలు ప్రైవేట్ కళాశాలలో,పాఠశాలలలో పనిచేసే డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతో నేలసారం వృద్ధి

### నార్మ్ డైరెక్టర్ డా.గోపాల్ లాల్

గరిడేపల్లి,జనవరి 05 (ప్రజా జ్యోతి):
సేంద్రియ ఎరువుల వినియోగంతోనే భూసారం పెరిగి,నాణ్యమైన పంటలు



మరియు స్థిరమైన దిగుబడులు సాధ్యమవుతాయని నార్మ్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్ తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేవీకేఉ గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ కులాల రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలో సేంద్రియ కర్బన్ తగ్గి జీవశక్తి దెబ్బతింటోందని ఆయన అన్నారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిక చేసిన రైతులకు ట్రైనింగ్ పెట్టు మాన్యువ ల్ కిట్,జీవన ఎరువులు,పప్పు, పిండి,బెల్లం,వేస్ట్ డీకంపోజర్, తదితర సేంద్రియ ఇన్ పుట్స్ పంపిణీ చేశారు.అనంతరం నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు ప్రోగ్రామ్ డైరెక్టర్ డా.యం. బాలకృష్ణన్ మాట్లాడుతూ,సేంద్రియ వ్యవసాయ విశిష్టత,దాని ద్వారా కలిగే ఆర్థిక లాభాలు,తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేయగల మార్గాలు,అలాగే సేంద్రియ ఉత్పత్తుల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవ చ్చని రైతులకు వివరించారు.కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీ డి.నరేష్ మాట్లాడుతూ,ప్రస్తుతం అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వల్ల నేల గుల్లబారిపోవడం,నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం,సూక్ష్మ జీవుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు.కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలం బించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని సూచించారు.కేవీకే గడ్డిపల్లిలో రైతుల కోసం నిర్వహిస్తు న్న వివిధ శిక్షణా కార్యక్రమాలు, విస్తరణ కార్యకలాపాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ , ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.యం. బాలకృష్ణన్,కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్,సి.హెచ్.నరేష్,ఎ.కిరణ్, డి.ఆదర్శ్,డా.పి.అక్షత్ సాయి, ఎన్.సుగంధితో,50 మంది రైతులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో దొరికితే జైలే

### మైనర్ లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 05(ప్రజాజ్యోతి):
మైనర్ లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని మూడు సంవత్సరాల వరకు లైసెన్స్ రాదని డ్రంకన్ డ్రైవ్ లో దొరికితే జైలు పాలఅవతారని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు.సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 లో భాగంగా పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా




సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే.నరసింహ ఆదేశాల మేరకు ప్రతిరోజు రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 నిర్వహిస్తున్నామని అన్నారు.త్రిబుల్ రైడింగ్ చేసి రోడ్డు యాక్సిడెంట్లకు పాల్పడవద్దని,రోడ్డు యాక్సిడెంట్ జరిగితే మీ కుటుంబం రోడ్డు మీద పడుతుందని,రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నిబంధనల ప్రకారం వాహనాలను నడపాలని అతివేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలన్నారు.ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలని కోరారు.కారులో ప్రయాణిస్తున్నప్పుడు అందరూ సీట్ బెల్ట్ పెట్టుకుంటే ప్రమాదం నుంచి బయట పడవచ్చు అని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చారు... నీటి సమస్యను తీర్చారు

నార్కట్ పల్లి, జనవరి 5 ( ప్రజా జ్యోతి):
స్థానిక సంస్థల ఎన్నికలలో నాకు ఒక్కసారి ఓటు వేయండి. అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ.. నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ చెప్పిన మాట ప్రకారంగా ప్రమాణ స్వీకారం,



చేపట్టిన మొదటి రోజు నుండే గ్రామ ప్రజలతో తిరుగుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వార్డు సభ్యులతో పరిష్కరిస్తూ ప్రతినిత్యం ఉదయం నాలుగు గంటల నుండి గ్రామపంచాయతీ ఆవరణలో ముందుండి. గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై పనులను నిమగ్నమగుతున్నారు. సోమవారం వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకొని, పలు వార్డుల్లో ఉన్న తాగునీటి సమస్యగురించి గ్రామపంచాయతీ సిబ్బందితో పనులు ప్రారంభించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలి

### -టి యూ జె ఎ సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి

మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):
తెలంగాణఉద్యమకారుల ఆధ్వర్యంలో



సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రామ్ రెడ్డి కోరారు. సోమవారం అమరవీరుల స్తూపంవద్ద భారీబహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణఉద్యమకారుల సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.నికార్సైన తెలంగాణఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు,నాలుగు గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నారు.అంతేకాకుండా మలిదశతెలంగాణ ఉద్యమంలో అమరులైన 1,200 మంది అమరుల కుటుంబాలకు 10 లక్షల నగదు,ప్రభుత్వఉద్యోగము ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు.జిల్లా కేంద్రంలో ఉద్యమ అమరులకు స్మారక భవనం నిర్మించాల న్నారు.తెలంగాణ అమర వీరుల చరిత్రను, తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లుతెలిపారు. తెలంగాణఉద్యమకారులపై మోపిన అక్రమ కేసు లను బేషరతుగా ఎత్తి వేయాలన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్ బైరాగి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినఉద్యమకారులను గుర్తించి సంఘం డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షమ సంఘానికి ఇచ్చినహామీల ను నెరవేర్చాలన్నారు. లేనిచో ఉద్యమంఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రన్న,ప్రసాద్ దుండిగాల అంజయ్య, డాక్టర్ రాజు,సాగర్, తెలంగాణ హఫీజ్, కిరణ్, మూసర్ భాయ్,సింగర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెనిజులా పై అమెరికా దురాక్రమణ ను ఆపాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ, జనవరి 05,( ప్రజాజ్యోతి ):
వెనిజులా పై అమెరికా చేస్తున్న దురాక్రమణ ను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి లు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిజులా దేశంలోఅధికార మార్పు తెచ్చేందుకు ఆ దేశ అధ్యక్షుడు మధురో ప్రభుత్వాన్నిఅస్థిరపరిచేందుకు అమెరికా ప్రభుత్వం కుటిలంగావ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ శాంతి కాముకుడిగా గొప్పలు చెప్పుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణలను దేశ పౌరులు ఖండించాలని పిలుపునిచ్చారు.వెనిజులా లో ఉన్న చమురు నిక్షపాలు తమ ఆధీనం లోకి తీసుకోవాలని ట్రంపు విశ్వ ప్రయత్నాలు చేస్తు న్నారని ధ్వజమెత్తారు. వెనిజులా చుట్టూ తన సైనిక నావిక దళాలను అమెరికామోహరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమార్థ గోళంలో అమెరికా ప్రాంతాన్ని తమ నియంత్రలోకి తెచ్చుకోవాలనే ప్రయత్నం లో ట్రంఫ్ ఉన్నారని విమర్శించారు. ఈ చర్యలను పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెనిజులా నికరాగువ,క్యూబా దేశాలకు వ్యతిరేకంగా అమెరికా దాడులకు ప్రయత్నిస్తుందన్నారు. అమెరికా దురాక్రమణను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు బి ఎం నాయుడు, మంద రాజు, విపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రెక్క మల్లయ్య, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాషా,గోవర్ధన్ రెడ్డి,నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# కంది చేనుకు నిప్పు.. రైతుకు తీరని నష్టం




రాజంపేట జనవరి 5 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఆర్గొండ స్వామి వ్యవసాయ భూమిలో ఉన్న ఒక ఎకరం కంది పంట పూర్తిగా దగ్ధమైంది. గుర్తుతెలియని వ్యక్తులు పక్కనే ఉన్న డంపింగ్ ప్రదేశంలో నిప్పంటించడంతో, ఆ మంటలు క్రమంగా కంది చేనులోకి వ్యాపించి పంట మొత్తం కాలిపోయింది. పంట కోతకు సిద్ధమైన దశలో ఇలా అగ్నిప్రమాదం జరగడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు. ఘటనపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, స్పందన లేకపోవడం బాధాకరమని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామపంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించినా ఇప్పటివరకు ఎలాంటి సహాయం అందలేదని తెలిపారు. పూర్తి స్థాయిలో ఎదిగిన ఒక ఎకరం కంది పంట నాశనం కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆర్గొండ స్వామి పేర్కొన్నారు. సంఘటనా స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి, ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

# మల్లూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మాదిరి ఎన్నికలు

- విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన




నిజాంసాగర్, జనవరి 6 (ప్రజా జ్యోతి): నిజాంసాగర్ మండలంలోని మల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. అసలు ఎన్నికలను తలపించేలా ఓటర్ల జాబితా తయారీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసి విద్యార్థుల చేత ఓటు హక్కు వినియోగింపజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. ఈ సందర్భంగా నిజాంసాగర్ ఎంపీడీవో శివకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ నైతిక విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను చిన్నతనం నుంచే అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. నిజాంసాగర్ ఎంఈఓ అనిత మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు ఎన్నికల విధానం పట్ల మంచి అవగాహన ఏర్పడిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను చిన్న వయసులోనే తెలుసుకోవడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. సరైన నాయకత్వాన్ని ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ మాదిరి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మొహమ్మద్ గౌస్‌ను అందరూ అభినందించారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నాగిరెడ్డిపేట్,జనవరి05(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా తండా గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని దారావత్ మోహన్ నాయక్ కు 1,08,000/-,మాలావత్ ప్రవీణ్ కు 13,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ మంజూరు కాగా వాటిని లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుల భూమయ్య,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ప్రగతి పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక




రామారెడ్డి జనవరి 05 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా స్థాయిలో విశ్వం ఎడిటెక్ వారు అబాకస్ & వేదిక్ మాత్ గత నెల డిసెంబర్-21న నిర్వహించినటు వంటి డిస్ట్రిక్ట్ లెవల్ కాంపిటేషన్ పోటీలో రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ప్రగతి పాఠశాల విద్యార్థిని కందుకూరి ప్రజ్ఞ శ్రీ (శ్రీనివాస్) జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు పొంది రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. ఈ యొక్క ఎస్ఆర్ఆర్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు రైజింగ్ స్టార్ అవార్డు కు ఎంపిక కావడం జరిగింది. ఎం.ఐన్ఫిత్,ఎల్. సృజన్ ,ఎం. రియాన్షిక, సర్టిఫిట్ పొందిన విద్యార్థులు ఎల్. మానస,ఎం. సాత్విక, ఎన్. సంయుక్త, బి.రిషి వర్ధన్,డి. లీనా, సిహెచ్. జస్విత, ఇలాంటి విద్యార్థులు ఈ యొక్క పాఠశాల నుండి ఉన్నత విద్యా స్థాయిలో గుర్తింపు పొందడంపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఆర్ఆర్ పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు.

# పన్ను ఎగవేత - ప్రభుత్వ ఆదాయానికి గండి

- నిబంధనలకు విరుద్ధంగా ఎస్ వి గార్డెన్ ఫంక్షన్ హాల్
- టాక్స్ చెల్లింపులో పూర్తి విచారణ చేపట్టాలి
- ఫంక్షన్ హాల్ నిర్మాణంలో 2ఎకరాల బొప్పిలి చెరువు కబ్జా

భిక్కనూరు జనవరి 5 (ప్రజాజ్యోతి) భిక్కనూరు పట్టణంలో గల ఎస్ వి గార్డెన్ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి బొప్పిలి చెరువు కు సంబంధించిన రెండు ఎకరాల భూమిని కబ్జా చేసి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేశారని ఆరోపిస్తూ పట్టణానికి చెందిన ఆర్బిఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ మాట్లాడుతూ.. మండలానికి చెందిన చెరువును కబ్జా చేసి, పన్ను కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లను ఇస్తూ, వారిని పెంచి పోషిస్తున్నది వారు ఎవరు? అనేది గుర్తించాలని డిమాండ్ చేస్తూ, తక్షణమే పన్ను వసూలు చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. పన్ను విషయం మండలంలో ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండడంతో, ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.



# ప్రజావాణి లో 91 దరఖాస్తులు

– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్




కామారెడ్డి ప్రతినిధి జనవరి 5. (ప్రజాజ్యోతి) ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో 91 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, డిడబ్ల్యూ, డబుల్ బెడ్ రూమ్, వ్యవసాయం, పంచాయితీ, తదితర దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూ భారతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం 90 వ జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ (డిఐపిసి) సమావేశం సోమవారం ఐ డి ఓ సి లో జిల్లా డిఐపిసి చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన, డిఐపిసి కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టీజీఐపాస్ ఎస్ ఆన్లైన్ ద్వారా అందిన మొత్తం 1,552 దరఖాస్తులు పరిశీలనకు రాగా, వాటిలో 1,507 దరఖాస్తులు పరిశీలించి ఆమోదించబడినవని, వివిధ కారణాల వల్ల 210 దరఖాస్తులు తిరస్కరించబడినవని అన్నారు. అదేవిధంగా టి-ప్రైడ్ పథకం (ఎస్సిపి) కింద అజెండా అంశాలను కమిటీ చర్చించింది. ఈ పథకం కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి రాయితీగా రూ. 16,71,090/- (పదహారు లక్షల డెబ్బై ఒక వేల తొంభై రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందన్నారు. అలాగే డీఎస్సీ కేటగిరీ కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి సబ్సిడీగా రూ. 18,05,206/- (పద్దెనిమిది లక్షల ఐదు వేల రెండువందల ఆరు రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడినది ఇంకా, రెండు కోల్ అలాట్‌మెంట్ ప్రతిపాదనలను కమిటీ ఆమోదించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రధాన కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇండస్ట్రీ ఆఫీసర్ లాలూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, డిఐపిసి కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలి




భిక్కనూరు జనవరి 5 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కొండూరి సాయిగౌడ్, ఉపసర్పంచ్ చైతన్య రెడ్డి సోమవారం రోజు పెద్ద మల్లారెడ్డి గ్రామ అభివృద్ధి లో అన్నివేళలా వారి సహాయ సహకారాలు ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, తహసిల్దార్ సునీత దేవి, గిరిధర్ బాలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, మాధవరెడ్డి, బుద్ధ సత్యయ్య, వీరస్వామి, కంఠి నరసింహులు, నడిపోల రామస్వామి‌ఆఋశ్రీఆఋశ్రీఆఋశ్రీ, నట్ట లింగం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల శబరి యాత్ర



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 5 బీబీపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వాముల శబరి యాత్ర సోమవారం ఉదయం బీబీపేట శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములు మాల ధారణ చేసి 41 రోజుల మాల దీక్ష పూర్తి చేసుకొని 39 మంది స్వాములు చంద్రశేఖర్ గురుస్వామి మరియు మనోజ్ పాండే పంతులు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శబరిమలైకి బయలు దేరడం జరిగింది. ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి, కార్యదర్శి నాగేశ్వర్ స్వామి, కోశాధికారి పరశురామగౌడ్ స్వామి , మరియు అయ్యప్ప మాల ధారణ స్వాములు, మరియు అయ్యప్ప సేవా సంఘం భక్తులు, మాల స్వాములు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ

భిక్కనూరు జనవరి 5 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి శివారులో గల ఎంఎన్ఎన్ పరిశ్రమకు ఎడమవైపు వెళ్లే దారిలో సర్వేనంబర్ 667 లో నూతన పరిశ్రమ ఏర్పాటుకు జరుగుతున్న సన్నాహాల్లో భాగంగా, 7/1/2026 రోజు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఫ్యూచర్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సమస్త కు సంబంధించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కొరకు భూమి కేటాయింపు జరిగింది. పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గిరిధర్ బాలయ్య తెలపడం జరిగింది.

## కేరళతో పోటీ పడేలా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతాం

- రానున్న రోజుల్లో పర్యాటకంలో కొత్తపుంతలు - శాసనసభలో మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి ప్రతినిధి జనవరి 5. (ప్రజాజ్యోతి) పర్యాటకంలో కేరళ రాష్ట్రంతో పోటీ పడే విధంగా తెలంగాణ పర్యాటకాన్ని తీర్చిదిద్దుతామని, రానున్న రోజుల్లో పర్యాటకం కొత్త పుంతలు తొక్కనుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. అదే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, పాయల శంకర్, మీర్ జుల్ఫికర్ అలీ అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. భారతదేశంలో పాటు తెలంగాణ రాష్ట్రం అనుకున్న రీతిలో పర్యాటకం అభివృద్ధి చెందలేకపోయిందని, రాష్ట్రంలో గతంలో పర్యాటక విధానం అంటూ లేకపోవడంతో ఈ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నూతన పర్యాటక విధానాన్ని 2025-2030 తీసుకువచ్చామని వెల్లడించారు. పర్యాటక రంగాన్ని పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగానే టూరిజం కాన్‌క్లేవ్,గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని, అనూహ్య స్పందన వచ్చిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆ రంగం వాటాను పెంచడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం నిబద్ధతో పని చేస్తుందని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలోని నిజాం సాగర్ వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం. కౌలాస్ కోట, నాగన్నమెట్ల బావి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, డిచ్ పల్లి ఖిల్లా రామాలయం అభివృద్ధికి పర్యాటక పరంగా ఉన్న అవకాశాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి అమలు చేస్తాం. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియా టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దడంతో పాటు ఎస్సారెస్పీ రిజర్వాయర్ లో బోటింగ్ సదుపాయం,హరిత హోటల్ పునరుద్ధరణ, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలోని దేశంలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి గుడి చెరువు అభివృద్ధి, బోటింగ్ సదుపాయం, రోప్ వే ఏర్పాటు గురించి అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. నిర్మల్‌లో హరిత హోటల్ పెండింగ్ పనులు పూర్తికి చర్యలు తీసుకుంటామని అన్నారు. హైదరాబాద్ నగరంలోని చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ వంటి చారిత్రక, వారసత్వ ప్రదేశాలకు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా నిర్వహించిన ఆయా పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా చేసి మన చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి ఘనంగా చాటి చెప్పామని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



భిక్కనూరు జనవరి 5 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన పలువురు రోగులు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ తో చర్చల అనంతరం, ప్రజా ప్రతినిధుల సమక్షంలో వారికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, టిటిసిని ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల పునాదులు గట్టిపడడానికే అంగన్వాడి కేంద్రాలు: సర్పంచ్

ధర్పల్లి :జనవరి/ 5 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల ఎస్టీలర్ కాలనీ లోని రెండో వార్డ్ అంగన్వాడీలో పిల్లలకు



సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎఱ్ఱ శ్రీకాంత్, విలేజ్ కమిటీ చైర్మన్ గంగాధర్, వార్డ్ మెంబర్ లు చేతుల మీదుగా ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంలో ధర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రతిరోజు బాలామృతం ఇవ్వాలని ప్రత్యేక శ్రద్ధతో పిల్లల్ని చూసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ శ్రావణ్, సెక్రటరీ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆయా లు పాల్గొన్నారు

## నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల అభివృద్ధి అధికారులను కలిసిన ప్రజా ప్రతినిధులు



ధర్పల్లి: జనవరి/ 5 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం లోని సీతాయిపేట్, రామడుగు గ్రామ సర్పంచులు ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ, రాజేష్ లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులకు తొందరగా నిధులు మంజూరు చేయించాలని దాంతో గ్రామ అభివృద్ధి సాగుతుందని ఎంపీడీవోకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీతాయిపేట సర్పంచ్ భూమేష్, రామడుగు సర్పంచ్ రమేష్, రాజేశ్వర్, మైపాల్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 8న పౌర దేవి

## పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్ రాక



బాన్సువాడ ఆర్ సి జనవరి 5 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా గాంధారి మండలం. వెంకటాపూర్ తండాలో పౌరా దేవి పీఠాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ ఈనెల 8వ తారీఖున వెంకటాపూర్ కు భక్తి దామ్ కిసాన్ భవ్ రాథోడ్. మరియు లబాన్ సమాజ్ రామేశ్వర్ భయాగాడ్ వెంకటాపూర్ మందిరానికి వచ్చేయుచున్నారు కావున బంజారా నాయక్ కారోబర్లు సంస్థ సేవాలాల్ మహారాజ్ భక్తులు మరియు లబాన్ సమాజ్ నాయక్ కారోబర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా శక్తిపీఠ్ ప్రధాన కార్యదర్శి పౌరా దేవి. శ్రీ జగదంబ దేవి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ చైర్మన్ బయాగాడ్ వెంకటాపూర్ తండ బద్రి నాయక్ రాథోడ్ తెలిపారు

### ఘనంగా దర్గా హాజరత్ సయ్యద్ బుర్హాన్


## ఉల్లా షా ఖాద్రీ ఉల్ చిష్టి(ఆర్ ఏ)వో దర్గా హజ్రత్ పౌపల్లా

– సయ్యద్ సుల్మాన్ షా ఖాద్రి ఉల్ ఛష్టి (ఆర్ ఏ) ఉర్స్ ఉత్సవాలు

**జహీరాబాద్, జనవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలో తకియ ఆవరణలో ఉన్న దర్గా హాజరత్ సయ్యద్ బుర్హాన్ ఉల్లా షా ఖాద్రీ ఉల్ చిష్టి మరియు హాజరత్ పౌపల్లా సయ్యద్ సులేమాన్ షా ఖాద్రి ఉల్ చీష్టి ఉర్స్ దర్గా సజ్జాదనషీన్ సయ్యద్ షా జమీరుద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దర్గాకు సందల్ సమర్పిస్తూ పెద్ద ఎత్తున ఖవ్వాలు కార్యక్రమం నిర్వ హించారు ఎందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. నిరంతరం సాయంత్రం కవ్వాల్ కార్యక్రమం హెూరెత్యాయి ఇందులో దర్గాసజ్జాదనషీన్ సయ్యద్ షా జమీరుద్దీన్ ఖాద్రి ప్రజా ప్రతినిధులు, అతిథి లతో ప్రత్యేక సన్మానించారు, సయ్యద్ షా జమీరుద్దీన్ ఖాద్రి మాట్లాడు తూ.. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా దర్గాలో సందల్ ఘనంగా నిర్వహించడం జరిగింది. అదే విధంగా భక్తులు దర్శించుకున్నారు. ఇందులో భారతదేశంలో ఉన్న పరిస్థితులను చూసి అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలి అంటూ దర్శించు కున్నాను అంటూ తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ ముంతాజ్ షా,సయ్యద్ సదాక్ అలీ షా, సయ్యద్ ఫర్దీన్ షా,మాజీ కౌన్సిలర్, జాంగిర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకుడు, హజ్రత్ మొహమ్మద్ నిజాముద్దీన్ ఖలీఫా జహీరాబాద్, హజ్రత్ మహమ్మద్ అస్లం షా ఖాద్రి చిష్టి ఖలందరి హైదరాబాద్, మొహమ్మద్ అల్లావుద్దీన్ నవనిర్మాణ ప్రజా సమితి అధ్యక్షుడు, మొహమ్మద్ రబ్బానీ ఖాన్, సయ్యద్ షరీఫ్, సయ్యద్ ముసైబ్,మహమ్మద్ జాహూర్ షా,సయ్యద్ షా ఫహద్,సయ్యద్ ఫారిస్ షా, మరియు జ్యోతి పండాల్ సీనియర్ నాయకురాలు టి ఆర్ పి పార్టీ, సింగర్ సంధ్య జహీరాబాద్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక భరోసా సీఎం నిధి

– లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**నారాయణఖేడ్ జనవరి 5 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన సీఎం నిధి ద్వారా లబ్ధి పొందిన అర్హులైన పేదలకు సీఎం నిధి చెక్కులు సోమవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..... పేదల ఆర్థిక భరోసా సీఎం నిధి అని కుటుంబ అవసరాలకు లబ్ధిదారులు చెక్కులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందినందున వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కల్హేర్ మండలం పొమ్య నాయక్ తాండకు చెందిన లంబాడి రుక్మి బాయి కి 18,000 రూపాయలు. నిజాంపేట్ మండలం ఎర్రగుంట తాండకు చెందిన గమిని బాయి కి 22,500 రూపాయలు. నారాయణఖేడ్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఆశు బేగం కి 11,000 రూపాయలు చందర్ తండాకు చెందిన చాంగు బాయి కి 18,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్త్రీ జాతికి వెలుగునిచ్చిన మహెూన్నతమైన వ్యక్తి

## సావిత్రిబాయి పూలే ఎస్ సి ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి సంతోష్




**నారాయణఖేడ్ జనవరి 5 (ప్రజా జ్యోతి )** స్త్రీ జాతికి వెలుగునిచ్చిన మహెూన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఎస్ సి ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి సంతోష్ ఎస్ సంతోష్ కుమార్ తెలిపారు. ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 195 జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నారాయణ ఖేడ్ ఉన్నత బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయునిలందరికి శాలువా లతోఘనగ సన్మానించి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలపడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సావిత్రి బాయిపూలే సేవలను కొనయాడారు. ఆమె అడుగు జాడల్లో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నిర్వహించడం లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుండు హన్మండ్లు, అంబేద్కర్ భవన్ నిర్వాహకులు భీమ్ సేన, సంఘం నాయకులు రాజ్ కుమార్, శ్యామ్ రావ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాకు మహిళకు గౌరవం ఇచ్చి సన్మానం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.

## యూరియా కార్డులతో రైతులకు దళారుల నిర్మూలన

– వివిధ గ్రామాలలో రైతులకు యూరియా
కార్డులను పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి సాయికిరణ్



**దౌల్తాబాద్, జనవరి 05: (ప్రజాజ్యోతి)** యాసంగి పంట సాగుకు యూరియా ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం యూరియా కార్డుల తో సులభతరం చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి సాయికిరణ్ అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్, గోవిందా పూర్, గువ్వలేగి, ముబారస్పూర్, కోనాయిపల్లి గ్రామాలలో రైతు లకు యూరియా కార్డులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యూరియా కార్డుల పంపిణి వల్ల రైతులకు యూరియా అందించడంలో దళారుల నిర్మూలనతో పాటు పంట సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుతుందని తెలిపారు . యూరియా కార్డులు అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో పంపిణి చేయుట జరుగుతుందని తెలిపారు. రైతులు యూరియా అవసరమైనప్పుడు, ప్రభుత్వం అందించిన యూరియా కార్డులతో పాటు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ లతో యూరియా విక్రయ కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ సర్పంచ్ బండారు లాలు, గువ్వలేగి సర్పంచ్ అల్లిశేఖర్ రెడ్డి, గోవిందపూర్ సర్పంచ్ దాసు, కోనాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ముబారస్పూర్ సర్పంచ్ విజయ స్వామి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవళిక, నరేష్ రెడ్డి, రజినీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తోపాటు రైతులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరులో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

– ఓవరాల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్ గా ఓం ప్రకాష్
– మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్
– వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 250 మంది బాడీ బిల్డర్స్
– తెల్లవారుజామున రెండు గంటల వరకు హెూరా హెూరీగా కొనసాగిన పోటీలు
– పటాన్ చెరులో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం
– క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కృషి ప్రశంసనీయం
– ఆంధ్రప్రదేశ్ శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
– విజేతలకు ట్రోఫీలు, 50వేల రూపాయలు చొప్పున బహుమతులు అందజేసిన గూడెం మధుసూదన్ రెడ్డి








**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం రాత్రి అట్టహాసంగా ముగిసాయి. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 250 మందికి పైగా బాడీ బిల్డర్లు పోటీలలో పాల్గొని తమ దేహదారుడ్యాలను ప్రదర్శించారు. సోమవారం తెల్లవారుజాము వరకు హెూరాహెూరీగా పోటీలు కొనసాగాయి. పటాన్ చెరు నియోజకవర్గం లో మొట్టమొదటిసారిగా నిర్వహించిన బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు అందరినీ అలరించాయి. బాడీ బిల్డర్ ల ప్రదర్శన ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేశాయి. ఓవరాల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్ గా ఓం ప్రకాష్, మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్ లు ఘన విజయం సాధించారు. వీరికి 50 వేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డిల చేతులమీదుగా నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. పోటీల ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఓమర్, షకీల్.లను ప్రత్యేకంగా అభినందించారు.పటాన్ చెరులో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం


**ఆంధ్రప్రదేశ్ శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి**
**పటాన్ చెరు పట్టణంలో జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు**

నిర్వహించడం అభినందనీయమని.. క్రీడల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం ప్రజల అదృష్టమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, వైయస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. జీఎంఆర్ క్లాసిక్ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ క్రికెట్ లాంటి క్రీడల పట్ల మక్కువ చూపుతున్నారని.. ఇలాంటి సమయంలో బాడీ బిల్డింగ్ అంశంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ వారిలో ఆసక్తి పెంపొందించేలా జాతీయ స్థాయి పోటీలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కౌడిపల్లిలో పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి ఉ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పుణ్యవతి





**కౌడిపల్లి, జనవరి 4 (ప్రజా జ్యోతి):** కౌడిపల్లి మండలంలో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతోందా అనే అంశాన్ని పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పుణ్యవతి సోమవారం పిఎసిఎస్, డిసిఎంఎస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నిల్వ ఉన్న యూరియా సహా ఇతర రసాయన ఎరువుల నిల్వలను సవివరంగా పరిశీలించారు. అలాగే ఎరువుల కొనుగోలుఉవిక్రయాలకు సంబంధించిన రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, రైతుల వివరాల నమోదు పద్ధతిని ఆమె పరిశీలించారు. ఎక్కడైనా అవకతవకలు చోటుచేసుకోకుండా అధికారులు, డీలర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో అక్కడికి వచ్చిన రైతులతో ఆమె నేరుగా మాట్లాడి, ప్రస్తుతం మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సాగు అవసరాలకు తగినంత యూరియా అందుబాటులో ఉందని, అవసరమైన మేరకు రైతులకు ఎరువులు సరఫరా చేయనున్నట్లు స్పష్టం చేశారు. యూరియా కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. భూమి విస్తీర్ణానికి అనుగుణంగానే యూరియా విక్రయాలు జరగాలని, డీలర్లు రైతుల పేరు, భూమి వివరాలు, విక్రయించిన యూరియా పరిమాణం వంటి అంశాలను రిజిస్టర్లలో కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. యూరియా పంపిణీలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలనే ఉద్దేశంతోనే ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు.

## గణితశాస్త్రం, ఆంగ్ల భాష ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు





**దౌల్తాబాద్, జనవరి 05 :( ప్రజా జ్యోతి )** గణిత శాస్త్రం ,ఆంగ్ల భాష బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించిన మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్. సోమవారం మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలల ఆంగ్ల భాష, గణిత శాస్త్రం, బోదించే ఉపాధ్యాయులకు బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ నిర్వహించమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 26న జరిగే జాతీయస్థాయి 3వ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించి నా విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. మూడో తరగతికి సంబంధించిన అంశాలను పూర్తిగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థులకు మాదిరి ప్రశ్న పత్రాలను తయారుచేసి పరీక్ష నిర్వహించాలని సూచించారు . జాతీయ స్థాయి సర్వే కోసం ఒక ప్రణాళికతో విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, షేకిల్ పాషా రిసోర్స్ పర్సన్ త్యాగరాజు, మహారాజ్ బేగం పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుంది

– జాతీయస్థాయి కరాటేలో 5 గోల్డ్ మెడల్స్
– కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్








**దుబ్బాక ప్రతినిధి, జనవరి 05 (ప్రజా జ్యోతి):-** షాతోకన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 30వ ఇన్విటేషన్ ఓపెన్ ఆల్ స్టైల్ చాంపియన్‌షిప్‌లో సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు ఐదు గోల్డ్ మెడల్స్ సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. సినిమా హీరో ఇంద్రసేన ఈ సందర్భంగా మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను మాస్టర్ మెమెంటో తో, చాంపియన్‌షిప్ కప్‌తో అభినందించారు. గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఇంద్రసేన, మానసిక, శారీరక దృఢత్వం కోసం ఆత్మరక్షణ విద్యగా కరాటే నేర్చుకోవడం చాలా అవసరమని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి మహిళ కరాటే నేర్చుకుని తనను తాను కాపాడుకోవాలని సూచించారు. చదువుతో పాటు ఆత్మరక్షణ విద్య అవసరమని, తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని హీరో ఇంద్రసేన చెప్పారు. ఎంతటి బలవంతుడైనా మట్టి కల్పించాలంటే కరాటే వల్లనే సాధ్యమని అన్నారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు దిశా స్కూల్ తన్విక, హరిశ్రీ, లోహిత, మాస్టర్ మైండ్ స్కూల్ విహాన్, గాయత్రి వివేకానంద విద్యాలయం మనస్విన్ పథకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్లు సురేందర్, నాగరాజు, బాబురావు, దిశా స్కూల్ హెడ్‌మాస్టర్ కమల్,యాదగిరి అభినందించారు.

## సంజీవరెడ్డిని సన్మానించిన సురగోని






**చిన్నకోదూరు, జనవరి05,(ప్రజా జ్యోతి):-** ఆర్టీసీలో నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలిచిన డ్రైవర్ బద్దం సంజీవ రెడ్డికి ఉత్తమ డ్రైవర్‌గా గుర్తింపు లభించింది. కాగా ఎల్లాయిపల్లికి చెందిన సంజీవరెడ్డిని బీజేపీ మండల అధ్యక్షుడు, చంద్లాపూర్ గ్రామ సర్పంచ్ సురగోని శేఖర్ గౌడ్ సన్మానించారు.కష్టపడి పనిచేసే సిబ్బందిని ప్రోత్సహించడమే లక్ష్యమని సర్పంచ్ పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత సేవాభావంతో ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు రమేష్, నర్సింగం ఉన్నారు.

### క్యాలెండర్

## ఆవిష్కరించిన కొమురవెల్లి తాసిల్దార్

**కొమురవెల్లి, జనవరి (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం కొమురవెల్లి తాసిల్దార్ దివ్యా రెడ్డి ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దివ్యా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వారధిగా పనిచేస్తున్న ప్రజా జ్యోతి పత్రిక ముఖచిత్రంతో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషకరమని తెలిపారు. ప్రజా జ్యోతి సంస్థ మరింత ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్‌తో పాటు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కోడి గుడ్డుపై అనుమానాలు!

### – సోనా కింది భాగంలో వింత జీవి?



**తాండూరు జనవరి 5 ప్రజా జ్యోతి :** కోడి గుడ్డు మంచి ఆహారం అని చెప్పే వారే ఆశ్చర్యం వ్యక్తం చేసేలా అనుమానం తెప్పించింది. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కా పూర్ గ్రామంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సమయంలో అందించిన కోడి గుడ్డులో ఓ వింత (వానపాము) ఆకారం కల్గిన పురుగు కనిపించింది. సగానికి పైగా తిన్న ఆ వ్యక్తి ఆలోచనలో పడిపోయాడు. గుడ్డు పైన ఉందేమో అనుకుంటే దానిని ఎలాగోలాగా వచ్చిందేమో అనుకోవచ్చు కానీ ఏకంగా గుడ్డు లోపలి భాగంలో కనిపించడంతో ఏమిటి అనేది ప్రశ్నార్థకంగానే మారింది. గుడ్డు లోపల ఉన్న మొత్తం భాగం కూడ ఏవిధమైన మచ్చలేని తెల్లటి భాగంలో చొచ్చుకుపోయినట్లు కనిపిస్తున్న వారు గుడ్డును తినాలంటేనే భయపడుతున్నారు. గుడ్డు కూడా ప్రత్యామ్నాయంగ చేసిందేనా అనే అనుమానాలు కూడా వస్తున్నాయి. అన్ని వస్తువులు కలుషితం అవుతున్నాయి కదా అనుకుంటే గుడ్డు లోపలికి కలుషితం ఎలా చేరింది అనే దానిపై అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం గుడ్డు ధర కూడా అత్యధికంగా పలుకుతుంది. ఇలా గమనిస్తే గుడ్డు ధర గోవిందా అని చెప్పక తప్పదు మరి!

## న్యాయవాదుల ఐక్యమత్యంతో రక్షణ చట్టాలను సాధిద్దాం

- లాయర్స్ ఫోరం అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామిలి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆవరణలో సీనియర్ న్యాయవాది నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు న్యాయవాది ఎస్ భూపాల్ రాజు జన్మదిన వేడుకలను న్యాయవాది రోహిత్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాల కోసం జూనియర్ సీనియర్ న్యాయవాదులు ఐక్యమత్యంగా ఉద్యమాలు నిర్వహించి రక్షణ చట్టాలను ఏర్పాటు చేసేవరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి అన్నారు సీనియర్ న్యాయవాది భూపాల్ రాజు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టు మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్ మరియు ఉపాధ్యక్షుడు దేవేందర్ ,రఘు, సాంబశివరావు ,శ్రీశైలం, దేవేందర్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఎస్‌రావు జ్ఞాపకార్థం జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 05 (ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య స్కూల్ సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం దిల్సుఖ్నగర్ జోన్ లో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ (2025)ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు, కోచ్, రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్ విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనుముల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయని, ప్రతిభ గల క్రీడాకారులు నిరంతర సాధన తో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షంచారు. అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్లో దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మంచి వ్యాయామాన్ని కలిగించడంతో పాటు మనసుకు మానసిక ప్రశాంతతతో పాటుగా క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాలుపంచుకొని తమ అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్స్,టీం గేమ్స్, సహా పలు క్రీడా పోటీలు నిర్వహించగా ప్రేక్షకులు, ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందనలు వెల్లువెత్తాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య ముఖ్య అతిథి అనుముల దేవేందర్ చేతుల మీదుగా బహుమతు లను అందజేశారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోన్ రీజినల్ ఇంచార్జ్ ఎన్ రవీందర్ రెడ్డి, రవితేజ, దిల్సుఖ్నగర్ జోన్ ప్రిన్సిపాల్, అకాడమిక్ డీన్స్, ఓరియంటేషన్ ఇన్చార్జులు,కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఏవోస్, జోనల్ పీఈటీలు, పీఈటీలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంశాల అందుకున్న తాండూరు పోలీసులు





- నగదు బహుమతి అందజేసిన ఎస్పీ స్నేహమెహ్రా
- ఉన్నతాధికారుల ప్రశంసాలు మరింత బాధ్యతను పెంచాయి
- హెడ్ కానిస్టేబుల్స్ దస్తప్ప, మున్నయ్య,
- కానిస్టేబుల్ ప్రతాప్ సింగ్

**తాండూరు జనవరి 5 ప్రజా జ్యోతి :** పోలీసు ఉన్నతాధికారుల ద్వారా ఎన్నోసార్లు ప్రశంసలు అందుకున్న హెడ్ కానిస్టేబుల్స్ దస్తప్ప, మున్నయ్య, కానిస్టేబుల్ ప్రతాప్ సింగ్,ముగ్గురు కూడ తాండూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా వికారాబాద్ ఎస్పీ స్నేహమెహ్రా చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతిని అందుకున్నారు. తాండూరు పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో జరిగిన ఓ హత్య కేసులో నిందితులను పట్టుకోవడంతోపాటు కేసు వివరాలను సేకరించడంలో కీలక పాత్ర పోసించిన హెడ్ కానిస్టేబుల్స్ దస్తప్ప, మున్నయ్య,కానిస్టేబుల్ ప్రతాప్ సింగ్ లు విధి నిర్వహణలో అలసట నిర్లక్ష్యం చేయని విధంగా పోలీసు ఉన్నత అధికారులు అప్పగించిన పనిని పూర్తి చేయడంలో దిట్ట అని చెప్పక తప్పదు. అత్యంత ప్రమాదకరంగా ఉన్న కేసులను సైతం చేదించడంలో ఏమాత్రం వెనకడుగు వెయ్యని పట్టుదలతో పోలీసు ఉద్యోగానికి గౌరవం తెచ్చి పెట్టేలా పనిచేస్తార అనేది అందరి నోట వినిపించే మాట ఇది. అధికారులు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆ పనిని పూర్తిచేయడమే బాధ్యతగా ముందుకు వెళతారనే నమ్మకాన్ని నిలబెడతారు. ప్రశంసలు అందుకున్న హెడ్ కానిస్టేబుల్స్ దస్తప్ప, మున్నయ్య, కానిస్టేబుల్ ప్రతాప్ సింగ్ లు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, నేరస్తులతో కూడా సన్నిహితంగా ఉండటంతోనే ఎలాంటి కేసులనైనా ఛేదించగలుగుతున్నామని చెప్పారు.

## 60 ఏళ్ల పైబడిన వారికి గుర్తింపు కార్డు



### ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు వైదేహినగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైదేహి నగర్ నార్త్ నందు జరిగిన సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కార్డు అనేది 60 ఏళ్లు పైబడిన వారికి ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య సంరక్షణ రాయితీలు, ప్రయాణ తగ్గింపులు బస్సులు, రైళ్లు బ్యాంకుల్లో ఎఫ్‌డిలపై అధిక వడ్డీ,ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాధాన్యత సేవలు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది వయస్సు మరియు గుర్తింపుకు అధికారిక రుజువుగా పనిచేస్తుంది. ఆధార్ కార్డుకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు.దాదాపు 150 మంది సీనియర్ సిటీజన్లకు గుర్తింపు కార్డులు అందజేశారు.అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ కూడా ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు,కార్యదర్శి రాజేందర్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు జే.ఎల్.నారాయణ, నాగరాజు, శ్రీనివాస్, ఉపేందర్, రామనాథరెడ్డి, వెంకట నరసింహారెడ్డి, కృష్ణ, వేణుగోపాల్, ప్రభాకర్ రావు, మూర్తి, నరసింహం, కోటేశ్వరయ్య, చక్రధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,సీతామెహర్ నాగ్ మరియు వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ రామకృష్ణ, కార్యదర్శి పి.వెంకయ్య,ఉపాధ్యక్షులు ఏ.వేణుగోపాల్, కోశాధికారి ప్రకాష్ బాబు మరియు సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయండి



### కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాగోల్ డివిజన్ పరిధిలోని కేతన అవెన్యూ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో ప్రజల భద్రత, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కార్పొరేటర్ మరో కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్పొరేటర్ సొంత నిధులతో సుమారు రూ.1 లక్ష 80 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సి.సి కెమెరాలను నాగోల్ సీఐ మక్బూల్ జానీ కలిసి ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,

“ఒక్క సి.సి కెమెరా వంద మంది పోలీసులతో సమానం. నేరాలను నియంత్రించడంలో, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సి.సి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలు నిశ్చింతగా జీవించే వాతావరణం కల్పించడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు.నాగోల్ డివిజన్‌లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన ప్రతి కాలనీలో దశలవారీగా సి.సి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల రక్షణకు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. సి.సి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలపై నిఘా మరింత పటిష్టమవుతుందని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సి.సి కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కేతన అవెన్యూ కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల భద్రత విషయంలో తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ వాసులు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా హోమియోప్లస్ స్టోర్స్, క్లినిక్ ప్రారంభం



**కాప్రా మున్సిపల్, జనవరి, 5 (ప్రజాజ్యోతి) :** సైనిక్‌పురి డిఫెన్స్ కాలనీ, సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన హోమియోప్లస్ స్టోర్స్ & క్లినిక్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ (4వ డివిజన్) కార్పొరేటర్ జెరిపోతుల ప్రభు దాస్ పాల్గొని క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో హోమియోపతి వైద్యం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు అందించడంలో ఇలాంటి క్లినిక్స్ ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా. దిన్‌షా అంకమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికులు, అభిమానులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



### గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోగల కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు, అడ్వైజర్ సాజిద్, అడ్వైజర్ రెహ్మాన్, క్యాషియర్ ఖయ్యూం, వైస్ చైర్మన్ నాయుడు, జనరల్ సెక్రటరీ మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ షఫీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 7 బ్లాక్లలో ఉన్న మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని చూపర్లను ఆకట్టుకునేలా తీరొక్క రంగుతో ముగ్గులు వేశారు. రంగురంగుల ముగ్గుల డిజైన్లతో ముత్యాలముగ్గు, తామరాముగ్గు, నెమళ్ళ ముగ్గు పోటీలు పడి వేశారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు ఒక ముఖ్యమైన భాగం అని, ఇవి మహిళలు, యువతులు సంప్రదాయ కళను ప్రదర్శిస్తూ రంగురంగుల, సృజనాత్మక రంగోలీలను వేయడం ద్వారా పండుగ శోభను పెంచుతాయని అన్నారు. ఈ విధంగా ముగ్గులు వేయడం వలన లక్ష్మదేవి అనుగ్రహాన్ని పొందుతామని నమ్ముతారని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ కళను సజీవంగా మహిళలు ఉంచుతున్నారని అన్నారు. ఇంటి ముందు అందమైన ముగ్గు వేస్తే లక్ష్మదేవి ఆకర్షితురాలై ఇంట్లోకి ప్రవేశిస్తుందని, సంపద, ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం అని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతకు 2000 వేలు, ద్వితీయ విజేతకు 1500, తృతీయ విజేతలకు 1000 రూపాయల నగదును అసోసియేషన్ సభ్యులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## పరిగి మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం





**పరిగి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు పరిగి పురపాలక సంఘం పరిధిలో జరగనున్న రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలుఉ2026 నేపథ్యంలో సోమవారం (05-01-2026) పరిగి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరై ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల ప్రక్రియలో పాటించాల్సిన మార్గదర్శకాలను సమావేశంలో వివరించారు.

## డీసీఎల్ సీజన్‌ఉ1 పోస్టర్‌ను ఆవిష్కరించిన దుర్గంచెర్వు గ్రామ సర్పంచ్ లావణ్యమోహన్. ఉప సర్పంచ్ సరియ బి లాల్



**మోమిన్ పెట్ జనవరి 5 (ప్రజా జ్యోతి) :** దుర్గం చెర్వు, జనవరి 5. 2026౦ దుర్గం చెర్వు క్రికెట్ లీగ్ (ఱజూ౯ాముంశీఅఉ1) పోస్టర్‌ను ఈ రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ లావణ్యమోహన్ ఉప సర్పంచ్మరియు వార్డ్ మెంబర్లు అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్యమోహన్ మాట్లాడుతూ, డీసీఎల్ ద్వారా గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి, క్రమశిక్షణతో కూడిన పోటీతత్వ క్రికెట్‌ను ప్రోత్సహించడమే లక్ష్యమని తెలిపారు. యువత ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య మోహన్, ఉప సర్పంచ్ సర్పంచ్ సరియబి లాల్,వార్డు సభ్యులు మల్లేశం,షమిబి,పండు,రవీందర్,మణెమ్మ, శ్రీనివాస్, భీమమ్మ, ప్రభాకర్,ఆనందం మరియు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోదరుడు



**తాండూరు జనవరి 5 ప్రజా జ్యోతి :** పి ఆర్ టి యు టిఎస్ 2026వ సంవత్సరం నూతన క్యాలెండర్ ను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పలువురు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులతో కలిసి ఆదివారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ తాండూరు మండల శాఖ రూపొందించిన నూతన క్యాలెండర్ తో పాటు గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ లను జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి, రాష్ట్ర పత్రిక వర్గ సంపాదకులు బాకారం జైపాల్ రెడ్డి లతో కలిసి ప్రారంభించడం సంతోషకరమన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గౌరవప్రదమైందని గుర్తు చేశారు. సమ సమాజ నిర్మాణానికి కూడా ఉపాధ్యాయులే మార్గదర్శకులని చెప్పారు. ఇట్టి కార్యక్రమములో జిన్గుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప , చిట్టిఘనపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం తాండూరు మండల ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు యాదయ్య, దస్తప్ప, జిల్లా కార్యదర్శి రాములు, మండల అసోసియేట్ ప్రభు,రాజేశ్వర్, మండల ఉపాధ్యక్షులు మున్నూరు బాలరాజు, నరేందర్,మండల ఉపాధ్యక్షుడు టి బాలరాజ్, గౌరవ ప్రాథమిక సభ్యులు మనోహర్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురుగులు పట్టిన దొడ్డు రకం బియ్యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

### – డిమాండ్ చేసిన హెచ్‌ఆర్‌పిఎస్ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని





**పరిగి, జనవరి 05 (ప్రజాజ్యోతి) :** రేషన్ షాపుల ద్వారా సన్న రకం బియ్యం పంపిణీ జరుగుతున్నప్పటికీ, గతంలో సరఫరా చేసిన దొడ్డు రకం బియ్యాన్ని ఇప్పటివరకు రేషన్ డీలర్ల నుంచి వెనక్కి తీసుకోలేదని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్, వికారాబాద్ జిల్లా ఉ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని అన్నారు. ఆ దొడ్డు బియ్యం పురుగు పట్టి, కొత్తగా వచ్చిన సన్న రకం బియ్యం నిల్వల్లో కలసి మొత్తం బియ్యం తినడానికి పనికిరాకుండా మారుతున్న పరిస్థితి నెలకొందని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పురుగు పట్టిన బియ్యాన్ని రేషన్ కార్డు దారులకు పంపిణీ చేయాల్సి రావడంతో ప్రజలు రేషన్ డీలర్లతో వాదనకు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల రేషన్ డీలర్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల బియ్యం నిల్వ ఉంచే గోదాముల అద్దెలు చెల్లించలేక, సన్న రకం బియ్యం నిల్వ చేయడానికి సరైన స్థలం లేక రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గోదాం అద్దెల భారం డీలర్లపై అధిక ఆర్థిక ఒత్తిడిగా మారిందని చెప్పారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి, రేషన్ డీలర్ల వద్ద మిగిలి ఉన్న దొడ్డు రకం బియ్యాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు రేషన్ డీలర్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని హెచ్ ఆర్ పి ఎస్ తరపున హుస్సైని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం వంకరముని కృష్ణయ్య ఆక్సిడెంట్‌లో మరణించడం జరిగింది.ఏఎంసి డైరెక్టర్ మిట్టపల్లి అంజయ్య గుప్తాసునంద సహకారంతో రూ.3వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సోమవారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,జూలపల్లి శీనివాస్,సురేష్,కుమార్,శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహనన

**కథలాపూర్, జనవరి 5(ప్రజాజ్యోతి):**
నీరు సంవృద్ధిగా ఉన్న ప్రతి ఒక్క రైతు వరికి బదులుగా ఆయిల్ పామ్ నాటుకోవాలని ఏ.ఈ.ఓ మౌనిక రైతులకు సూచించారు. సోమవారం బొమ్మెన రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహనన కల్పించారు. వరితో పోలిస్తే 4 రేట్లు ఆదాయం ఎక్కువ, 4 రేట్లు నీరు తక్కువ అని, ఎలాంటి ప్రకృతి



విపరీత్యాలు వానలు, వరదలు వచ్చిన ఆయిల్ పామ్ పంటకి ఎటువంటి నష్టం వాటిల్లదని మొక్కలపైఒక్క మొక్క కి రైతు 20రూపాయలు కడితే సరిపోతుందని, డ్రిప్ పై ఓసి రైతులకి ఉ 80శాతం,బీసీ రైతులకు ఉ 90 శాతం,ఎస్సి,ఎస్టీ రైతులకి ఉ 100 శాతం పెట్టుబడి సహాయం ఎకరానికి ఉ ఒక సంవత్సరానికి- 4200 ల చొప్పున నాలుగు సంవత్సరాల వరకు అంద జేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని వెంటనే ఆయిల్ పామ్ సాగు చేసుకున్నట్లయితే, రైతులయొక్క ఆర్థికంగా స్థితిగతులు మెరుగుపడతాయని సూచించారు. కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఎక్యూటివ్ మండల అధికారి శ్రవణ్, బొమ్మెన గ్రామం సర్పంచ్ చిందం సుధాకర్, ఉపసర్పంచ్ పిడుగు తిరుపతి రెడ్డి, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## జనవరి 7న ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు:

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 05:**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు 100% జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు 100% జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి ఉ రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫార్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53 రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫైట్, 100% జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని, ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 05:**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఇండ్ల కొమురయ్య ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సుధాకర్ రెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 204 లో 20 గుంటల విస్తీర్ణ భూమి ఇతరులకు పేరు మీద ఉందని దానిని తన పేరు కు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఇందారపు శంకరమ్మ డిసెంబర్ 20, 2025 న ఇల్లు కాలిపోయిందని , తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ మంథని కు రాస్తూ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం మండలం అడ్డగుంటపల్లి గ్రామానికి చెందిన ఉమ్మగాని సమ్మయ్య తన పేరు మీద ఉన్న గుంట భూమి కోసం తన కుమారుడు భౌతిక దాడి చేస్తున్నాడని, తనను రక్షంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీవో పెద్దపల్లి రాస్తూ వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలి గుప్పిట్లో వరి నారు



### ఆందోళనలో రైతులు

### రైతన్నల వరి నారుకై వెతుకులాట

### దిగుబడిపై ప్రభావం.. పెట్టుబడి భారం

**రాష్ట్రంలో ప్రాజెక్టుల రాకతో సాగు నీటి కష్టాలు తీరినప్పటికీ, ప్రకృతి వైపరీత్యాలు రైతులను వదలడం లేదు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రస్తుత రబీ (శీతాకాలం) సీజన్‌లో వరి సాగు చేస్తున్న రైతులకు ఃచలిః గండంలా మారింది. తీవ్రమైన చలి ప్రభావంతో వరి నారు ఎదుగుదల నిలిచిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.**

మల్యాల,జనవరి 05,ప్రజా జ్యోతి:

**నెల దాటినా ఎదగని నారు**
సాధారణంగా వరి మొలక వేసిన 25 నుండి 30 రోజుల్లో నాటు వేయడానికి సిద్ధమవుతుంది. కానీ, మల్యాల మండలంలో నెల రోజులు గడిచినా నారు కేవలం రెండు మూడు అంగుళాల కంటే పెరగలేదు. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోవడం, సూర్యరశ్మి సరిగ్గా తగలకపోవడంతో నారు ఎదుగుదల క్షణించింది. దీంతో నాట్లు వేయడం ఆలస్యమవుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నారు కోసం వెతుకులాట**
సాగు భూమి విస్తీర్ణానికి అనుగుణంగా రైతులు నారుమడులు వేసుకున్నప్పటికీ, ఇప్పుడు ఎదుగుదల లేకపోవడం వల్ల ఆ నారు పొలానికి సరిపోని పరిస్థితి ఏర్పడింది. గత్యంతరం లేక ఎత్తు తక్కువగా ఉన్న నారునే నాటు వేస్తుండగా.. మరికొందరు రైతులు ఇతర ప్రాంతాల నుండి నారును కొనుగోలు చేసేందుకు వెతుకులాట ప్రారంభిస్తున్నారు. ఒకచోట వెతికిన నారును తమ పొలం వద్దకు తీసుకురావడానికి కూలీలతోపాటు రైతులపై రవాణా భారం పడనుంది.

**పెట్టుబడి భారం.. దిగుబడిపై ప్రభావం**
వరుసగా వరి పంటనే సాగు చేయడం వల్ల నేలలో జింక్, సల్ఫర్, నత్రజని వంటి పోషకాల లోపం ఏర్పడిందని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు వాతావరణ మార్పులు తోడవ్వడంతో పంట ప్రారంభంలోనే రైతులు భారీగా పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్లపై ఆధారపడాల్సి వస్తోంది. పెరుగుతున్న ఖర్చులు: అంచనా వేయని మందుల ఖర్చులతో పెట్టుబడి భారం పెరుగుతోంది. దిగుబడి భయం: నారు ఆరోగ్యంగా లేకపోతే ముందు ముందు రోగాలు వచ్చే అవకాశం ఉందని, ఇది దిగుబడిని దెబ్బతీస్తుందని సన్నకారు రైతులు వాపోతున్నారు.

**ప్రత్యామ్నాయం దిశగా రైతుల ఆలోచన**
ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగు పెట్టుబడితో కూడుకున్నదిగా మారడంతో, లాభాలు లేక నష్టాలు వస్తుండటంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని రైతులు భావిస్తున్నారు. ప్రకృతి సహకరించక, ఖర్చులు పెరిగి సాగు భారంగా మారుతున్న తరుణంలో వ్యవసాయ పరికరాలు సబ్సిడీలో అందించి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతాంగం కోరుతోంది.



# కోరుట్ల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేడి..!!

### 15 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న 15 వ వార్డ్ ఇంచార్జ్ నజ్జు ఆవేదన

### అధికారంలో లేకున్నా పార్టీని వీడని నిబద్ధ నాయకుడు

### వేరే పార్టీల నుంచి వచ్చినవారు 15 వార్డ్ కాంగ్రెస్ టైట్ ఆశిస్తున్నారని అసంతృప్తి

**కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కృష్ణారావు లు న్యాయం చేస్తారన్న నమ్మకం**

**కోరుట్ల,జనవరి 05 ప్రజాజ్యోతి:**
మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోరుట్ల పట్టణంలో రాజకీయ వాతావరణం రోజు రోజుకు వేడెక్కుతోంది. ఈ తరుణంలో గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తున్న 15వ వార్డు ఇంచార్జ్ నజ్జు తన ఆవేదనను బహిరంగంగా వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టకుండా ప్రజల మధ్యనే ఉంటూ, పార్టీ కార్యక్రమాలను ముందుండి నడిపిన నిబద్ధత తనదని నజ్జు గుర్తు చేశారు. అధికార లాభాల కోసం పార్టీ మారే రాజకీయాలకు తాను ఎప్పుడూ దూరంగానే ఉన్నానని స్పష్టం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ, పార్టీ మారాలనే ఆలోచన తనకు ఎప్పుడూ రాలేదని తెలిపారు. ఓటమిని స్వీకరించి మరింత బలంగా ప్రజల్లో పని చేయడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కొంత మంది నాయకులు 15 వ వార్డు టైట్‌ను ఆశిస్తూ ముందుకు రావడం తనకు తీవ్ర బాధ కలిగిస్తోందని నజ్జు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన కార్యకర్తలకు కాకుండా, అవకాశవాద రాజకీయాలతో వచ్చిన వారికి టైట్లు ఇస్తే అది నిజమైన కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన వారిని గుర్తించి, వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని నజ్జు పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పార్టీకి సేవ చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ విషయంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులు న్యాయం చేస్తారన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని నజ్జు తెలిపారు. పార్టీకి అంకితమైన కార్యకర్తలకు అవకాశం కల్పించే విధంగా సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం



ఎప్పుడూ పార్టీ మారే ఆలోచన తనకు లేదని నజ్జు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు తనవంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. కోరుట్ల పట్టణ రాజకీయాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారగా, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం కోసం కార్యకర్తలు, నాయకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## శబరిమల యాత్రకు తరలిన అయ్యప్ప భక్తులు


**ఎల్లారెడ్డిపేట జనవరి 5( ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి దీక్ష చేసిన రవినారికల స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు వీరి వీరు ముస్తాబాద్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో 41 రోజు ఎల్లారెడ్డిపేట లో అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. ముస్తాబాద్ రాజు గురు స్వామి వీరికి ఆశీర్వచనం ఇచ్చి పంపారు. స్వాములు గిరిధర్ రెడ్డి, రవి స్వామి తదితరులు వెళ్లారు



## అనారోగ్యానికి గురైన జర్నలిస్టుకు చేయూత

### రూ.36వేలు ఆర్థిక సహాయం అందజేత..

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , జనవరి 05, (ప్రజాజ్యోతి):**
ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాపాయస్థితిలో ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కలవేన రాజేందరుకు తోటి జర్నలిస్టులు అండగా నిలిచారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రెస్ క్లబ్ పెద్దపల్లి తరపున రూ.36వేలు పోగుచేసి రాజేందర్ సతీమణికి అందించారు. ఈ సందర్భంగా



ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిజాన్ని నమ్ముకొని పనిచేస్తున్న జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తోటివారి సహాయం లేకుండా వైద్యం చేయించుకోలేని దురావస్థలో దిక్కుతోచలేని స్థితిలో శ్రీనివాస్ ఉన్నారన్నారు. అత్యవసర సమయంలో వైద్యం చేయించుకోవాలంటే దిక్కులు చూడాల్సి వస్తుందని నిస్సహాయతను వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కరువయ్యిందని మండిపడ్డారు. జర్నలిస్టుల రక్షణ, వైద్యం, ఆర్థికపరంగా ఆదుకునేలా చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్ వైద్యం కోసం సహాయ సహకారాలు అందించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, సీనియర్ జర్నలిస్టులు లైశెట్టి రాజు, ఆరెల్లి మల్లేష్, కేతిరెడ్డి ప్రవీన్ రెడ్డి, సాబీర్ పాషా ఉన్నారు.

## పీఎంసీ పాఠశాలను సందర్శించిన బొప్పాపూర్ సర్పంచ్..

**ఎల్లారెడ్డిపేట జనవరి 5 (ప్రజా జ్యోతి )**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ హైస్కూల్లో గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి లో పాఠశాలలో మౌలిక సదుపాయాల పైన ఆరా తీసి సమస్యల తొందరలోనే తీర్చుతామని పాఠశాలలో జిల్లా సైన్స్ ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయిని విద్యార్థిని అభినందించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో పలు సమస్యల పైన మాట్లాడి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు బాలయ్య రవీందర్ అక్బరుద్దీన్ ఉన్నారు.



# పంచాయతీ విజయాల స్ఫూర్తితో ముందుకు సాగాలి





**ఇల్లందు, జనవరి 5, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునే స్ఫూర్తిగా తీసుకోని రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం ముందుకు సాగాలని టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ కోరారు. సోమవారం టిడిపి నుండి గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, పట్టణ, టిఎన్ఎస్ఎఫ్ కమిటీలా ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి మంచి అవకాశం రావడం వారు ప్రజల్లో ఉ ండి పనిచేసిన విధానానికి ఈరోజు ప్రజాప్రతినిగా ఎన్నిక అయ్యారని, ఈ బాధ్యతతో మరింత ముందుకు తీస్తుళ్తూ ప్రజా సేవలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు, రామన్న ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ ఇదే స్ఫూర్తితో ముందుళ్లి, పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉ ంటాయని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులుగా గెలిచిన తమను ఇంత గొప్పగా సన్మానం చేసిన తెలుగుదేశం పార్టీ, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు అని సర్పంచ్ లు, ఉపసర్పంచ్ వార్డు మెంబర్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, కామేపల్లి సర్పంచ్ అజ్మీర భూలి, బయ్యారం మండలం ఉపసర్పంచ్ రావి వీరభద్రం, వార్డు మెంబర్లు మనుబోతుల అఖిల్, మాధవి, అజ్మీర బుజ్జి, పార్టీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలమాలు బాలకృష్ణ, దేశవత్ శ్రీహరి, ఉపాధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తీవారి, చిలిమల బాబు, రవి, వేమూరి సల్మాన్ రాజ్, కదారి నటరాజ్, గోగేలా రాజేష్, అప్పల రాకేష్, ముక్కు శ్రీవెద్, దేవరకొండ నవీన్, రాజ్ కుమార్, నాగ సాయి, లక్క శ్యామ్, చిట్టిల క్రాంతి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పైసలతో.. యాజమాన్యాల హడావిడి!

- వార్షికోత్సవ వేడుకలకు విద్యార్థుల నుంచి రూ. 1500 వసూలు
- అధిక ఫీజుల వల్ల తల్లిదండ్రులు మోయలేని భారం
- ఏది చేయాలన్న విద్యార్థులపైనే బారం?
- ప్రైవేట్ స్కూల్స్ వసూళ్ల దందాపై ఉన్నతాధికారులు పాత్ర ఏమిటో?
- విద్యార్థి సంఘాలు ఎటు వైపోనని సర్వత్ర ఆరోపణలు: టిడిపి నియోజక కన్వీనర్ ముద్రగడ వంశీ విమర్శలు




**ఇల్లెందు, జనవరి 5, ప్రజాజ్యోతి:** ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చదివించాలంటే నేడు తలకు మించిన భారంగా తల్లిదండ్రులు భావిస్తున్నారని, తమ పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తుండటంతో ఇదే అదునుగా భావిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఉబ్బడి ముబ్బడిగా అత్యధిక ఫీజులను వసూలు చేస్తున్న విషయం విధితమేనని ప్రైవేట్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి తరగతికి చెందిన సంవత్సరం ఫీజును ఒకవైపు వసూలు చేస్తున్నప్పటికీ, విద్యను వ్యాపారంగా మార్చి పుస్తకాలను ఇతరత్రా వస్తువులను తాము సూచించడం వద్దని కొనుక్కోవాలంటూ కమిషన్లను లాక్కుంటుందని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ విమర్శించారు. పాఠశాల యూనిఫామ్ తో పాటు ఇటీవల కాలంలో స్పోర్ట్స్ డ్రెస్, పాఠశాలలో నిర్వహించే యానువల్ ప్రోగ్రామ్స్ కు సైతం స్పెషల్ డ్రస్సులు వంటి వాటిని తెరపైకి తెచ్చి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు, రాజకీయ పార్టీ నాయకులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. నిబంధనలు ఏమి పాటించని ప్రైవేట్ పాఠశాలలపై ఉన్నత అధికారులు కనుచూపు కూడా పర్యవేక్షణ లేకపోవడం ఫిర్యాదు చేసిన యాజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారంటూ విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇంత జరుగుతున్న విద్యార్థుల తల్లిదండ్రులపై పడుతున్న అధిక భారాన్ని కనీసం గతంలో విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిరసనలు, ఆందోళనలు చేస్తుండేవని, నేడు విద్యార్థి సంఘాల ఉనికి లేకపోవడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో పట్టణంలో ఇటీవల ఓ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు సంబంధించి విద్యార్థుల నుంచి 1500 వసూలు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారంటూ ఇల్లెందు టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల యానివల్ సెలెబ్రేషన్ కోసం విద్యార్థుల నుండి భారీగా వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై అధికారులు విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని టిడిపి నియోజక కన్వీనర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. యానివల్ సెలెబ్రేషన్ అనేది స్కూల్ ప్రతిష్ట పెంచుకోవడానికి యాజమాన్యాలు నిర్వహించే కార్యక్రమం దీనికి విద్యార్థుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు వారికి వచ్చే లాభాల నుండి ఖర్చు చేయాల్సి ఉండగా విద్యార్థులపై భారం మోపడం సరైంది కాదన్నారు. దీనిపై ఉన్నతాదికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# రూ.7.65 లక్షల విలువైన గంజాయి పట్టివేత

- స్కూటీపై గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు




**బూర్గంపహాడ్, జనవరి 58 (ప్రజా జ్యోతి):** స్కూటీపై గంజాయి తరలిస్తూ బూర్గంపహాడ్ పోలీసులకు పట్టుబడిన సంఘటన సారపాకలో సోమవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...సీలేరు వైపు నుంచి జగ్గయ్యపేట వైపు భద్రాచలం మీదుగా స్కూటీపై జగ్గయ్యపేట మండలానికి చెందిన కన్నెగంటి ఈశ్వర్ గోపీనాథ్, గూటి నాగరాజు గంజాయి తరలిస్తుండగా సారపాకకు చేరుకోగానే వాహనం అదుపుతప్పి కిందపడింది. దీంతో వెనుక కూర్చున్న నాగరాజు పరారవ్వగా ఈశ్వర్ గోపీనాథ్కు ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనం తనిఖీ చేయగా 15 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి గోపీనాథ్ న్ను అదుపులోకి తీసుకుని విచారించగా జగ్గయ్యపేట మండలమని, సీలేరు నుంచి జగ్గయ్యపేట వైపు గంజాయి తరలిస్తున్నామని చెప్పడంతో అతన్ని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.7.65 లక్షలు ఉంటుందని తెలిపారు.

# యాసంగి సాగుకు అన్నదాతలకు అందుబాటులో యూరియా

- డీలర్లు ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే కఠినచర్యలు - మణుగూరు ఏడీఏ తాతారావు



**బూర్గంపహాడ్, జనవరి 58 (ప్రజా జ్యోతి):** యాసంగి సాగు చేస్తున్న రైతులకు యూరియా అందుబాటులో ఉ ందని... రైతులు సాగు విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని మణుగూరు ఏడీఏ తాతారావు అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ రైతువేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలవ్యాప్తంగా 12 వేల ఎకరాల్లో యాసంగి చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 6200 ఎకరాల్లో రైతులు వరినాట్లు వేసుకున్నారని... 5800 ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉందని జనవరి చివరినాటికి లక్ష్యన్ని పూర్తిచేస్తామన్నారు. రైతులు యాసంగి సాగుకు అవసరమైన యూరియా నిల్వలు మండలంలో పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఎవరూ యూరియా కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని, యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. మండలానికి 20వేల యూరియా బస్తాలు అవసరం ఉ ండగా 5వేల బస్తాలు అందుబాటులో ఉంచడంతో దశలవారీగా రైతులకు అందించడం జరుగుతుందని ప్రస్తుతం 2148 యూరియా బస్తాలు అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. మండలంలో బూర్గంపహాడ్, ఇరవెండి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్ పీఏసీఎస్ గోడౌన్లలో యూరియా బస్తాలు నిల్వచేసినట్లు తెలిపారు. యూరియా అవసరమైన రైతులు సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు పట్టాదారు పాస్పుస్తకం, ఆధార్ తదితర పత్రాలను జిరాక్స్ సమర్పించి వాటిని పొందవచ్చన్నారు. యూరియాను ప్రయివేటు, ప్రభుత్వ దుకాణాల్లో ఎమ్మార్పీ ధరకే విక్రయించడం జరుగుతుందని, ఎవరైనా డీలర్లు వాటిని ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేస్తే బిల్లులు దగ్గర ఉంచుకుని వ్యవసాయ అధికారులకు చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి శంకర్, ఏఈవో పవన్, సొసైటీ సిబ్బంది శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కాలేజీ బస్సుల తనిఖీలు






**కొత్తగూడెం,జనవరి 5 (ప్రజాజ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కొత్తగూడెంలో స్కూలు, కాలేజీ బస్సుల తనిఖీలను ఎంవిఐ వెంకటరమణ, వన్ టౌన్ సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రతి వాహనాన్న పాసిటీని, వాహన కాగితాలను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఈ వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తగు జాగ్రత్తలను వాహనాల డ్రైవర్లు సిబ్బంది తీసుకోవాలని తెలిపారు. ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన కోసం మరిన్ని కార్యక్రమాలను ఈ నెల 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఎస్ఐ ఎం. బేగ్, కిషన్, సంజీవ్, అనంత రాములు, నరేష్ పాల్గొన్నారు.

# అందరివాడుఃకు ఆత్మీయ సన్మానం

- ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం - టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు,ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ ఎ హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, ఃఅందరి వాడుః గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం,సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# వెనుజుల అమెరికా దాడిని ఖండిస్తూ న్యూడెమోక్రసీ నిరసన




**కొత్తగూడెం, జనవరి 5 (ప్రజాజ్యోతి):** వెనిజులా దేశంపై శనివారం అమెరికా చేసిన దురాక్రమణ దాడిని ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ వెనిజులా దేశంలో ఉన్నటువంటి ఇందరంపై కన్నేసిన అమెరికా తన ఆధిపత్యం కోసం ఆ దేశంలో ఉన్నటువంటి ఆయిల్ సంపదను దోచుకోవడం కోసం ఈ దురాక్రమణ దాడి చేసిందని, ఈ దాడిలో 40 మంది పౌరులు మరణించారని ఒక దేశం పై దాడి చేసేముందు ఎలాంటి ప్రపంచ దేశాలతో తీర్మానం లేకుండా సంప్రదించకుండా ఏకాదిపత్యం కోసం తన యుద్ధం చేసిందని ఈ దురాక్రమ దాడిని ఖండిస్తూ వెనుజుల దేశ అధ్యక్షుడు మధురోను మరియు వారి సతీమణి తక్షణమే విడుదల చేయాలని భారతదేశ కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దాడిని ఖండిస్తూ తీర్మానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోత్కూరి మల్లికార్జునరావు, యువజన సంఘం నాయకులు సచిన్, నరసింహారావు, కృష్ణ,దాసు, భగవాన్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

- పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నూతన సంవత్సరం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టర్ పి . శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు డిసిపి (అడ్మిన్) బి . రామానుజమ్ లను యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పరి పాలన వ్యవహారాలు, శాంతి భద్రతలు, ఇటీవల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరు పై అభినందనలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్,జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ,సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు
# మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్



**ఖమ్మం ప్రజెంట్ ప్రజా జ్యోతి** స్థానిక మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు జనవరి 10 లోపు ట్రిజూం:7/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలుసహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్,దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ సలీమా ఖాసీం



**ముదిగొండ జనవరి 5(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంసి కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం,ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్స్ అందించే ఆరోగ్య లక్ష్మ భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు. 3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు అనంతరం గర్భిణీ,బాలింతలకు,పిల్లల తల్లులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఉప సర్పంచ్ పెద్దపొంగు రమాదేవి,వార్డు మెంబర్లు కామిశెట్టి సతీష్ నాయుడు,ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ కిషన్,అంగన్వాడీ టీచర్స్, పాఠశాల చైర్మన్ మళ్ళ లక్ష్మ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...

**సుల్తానాబాద్, జనవరి 05 ( ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు అన్నారు.
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, పాఠశాల



డ్రైవర్లు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అయిన అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భద్రతా నియమాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం అందరిలోనూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథన్ని పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ 13వ వార్డ్ మెంబర్ తలారి గొండయ్యకు మాల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ముస్తాబాద్, జనవరి 5 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలోని 13వ వార్డ్ మెంబర్‌గా ఇటీవల ప్రజల విశ్వాసంతో ఎన్నికైన తలారి గొండయ్య ని ముస్తాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమం ముస్తాబాద్ పట్టణంలో ఆత్మీయ వాతావరణంలో



నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ, సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల సంక్షేమం, పేదల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై తలారి గొండయ్య ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు.
తలారి గొండయ్య మాట్లాడుతూ, తనపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా, 13వ వార్డ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మాల సంఘం నాయకులు, సభ్యులు తనకు అందించిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పని చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, సంఘ సభ్యులు, వార్డ్ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం సత్సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, ఉత్సాహభరితంగా ముగిసింది.

## మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత

**గుంటూరు,జనవరి5(ప్రజాజ్యోతి):** మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. మన భాషను మనమే కలసి రక్షించుకోవాలన్నారు. ఇందుకోసం దీర్ఘకాల పోరాటం చేయాలని, ఈ ఉద్యమంలో పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. గుంటూరులో జరుగుతోన్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు భాషతో మనకు సామాజిక బంధం, సాంస్కృతిక అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆంగ్లభాష మాట్లాడితేనే గొప్ప అనే పరిస్థితి ఉంది. మన సాహిత్యాన్ని మనమే తక్కువ చేసుకుంటున్నాం. సంస్కృతి, చరిత్ర, నాగరికతను మనమే బలోపేతం చేసుకోవాలి. భాష అంతరిస్తే ఆ జాతి అంతరించినట్లేనని భావించాలి. తెలుగును రక్షించుకోవడం మన మౌలిక బాధ్యత, సాంస్కృతిక అవసరం. మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు వచ్చాయి. మాతృభాష రాకుంటే మన పద్యం, గేయం, సాహిత్యాన్ని ఆస్వాదించలేం. మన సామెతలు, చతురోక్తులు మరిచిపోకూడదు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ వారి భాషలోనే పనులు చేసుకుంటున్నాయి. చైనా, రష్యా, జపాన్, జర్మనీని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆంగ్ల భాష వల్లే ఉద్యోగాలు వస్తాయన్న అపోహలు వీడాలి. తెలుగులో చదువుకున్న వారు కూడా ఉన్నతస్థితికి వెళ్లారు. పిల్లలకు మాతృభాషను దూరం చేయొద్దని తల్లిదండ్రులను కోరుతున్నా.

## మహిళా సాధికారితకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48



గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మధ్యంతర ఉపశమనం కల్పించండి

మొదటిపేజీ తరువాయి..

అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అయితే ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు' అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

## హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోం

మొదటిపేజీ తరువాయి..

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర



నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పీడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967